తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శనివారం
25 ఏప్రిల్ 2026
Follow :

# దృఢమైన యువతే వికసిత్ భారత్‌కు బలం

- యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి
- రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా
- ఘనంగా ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్-2026





**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 24(జనంసాక్షి) :** యువతే బలమైన, ప్రగతిశీల దేశ నిర్మాణానికి నిజమైన శక్తి అని తెలంగాణ గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా అన్నారు. యువతలో క్రీడాస్ఫూర్తి పెంపొందించడం ద్వారా బలమైన భారతదేశ నిర్మాణం సాధ్యమని పేర్కొన్నారు. మహబూబ్‌నగర్ జిల్లా స్టేడియం గ్రౌండ్స్‌లో పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ ఆధ్వర్యంలో శుక్రవారం సాయంత్రం నిర్వహించిన "ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్–2026" బహుమతి పంపిణీ కార్యక్రమంకు గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ క్రీడలు వ్యక్తిత్వ వికాసానికి, టీమ్ స్ఫూర్తినీ పెంపొందించడానికి, ఓర్పు , క్రమశిక్షణను అభివృద్ధి చేయడానికి కీలకమని పేర్కొన్నారు. యువతలో ఉన్న ఉత్సాహం, పట్టుదల దేశ అభివృద్ధికి బలమైన పునాది వేస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల ప్రతిభను ఒకే వేదికపైకి తీసుకువచ్చే ఈ తరహా క్రీడా ఉత్సవాలు సమగ్ర అభివృద్ధికి దోహదపడతాయని చెప్పారు. ఖేలో ఇండియా, ఫిట్ ఇండియా వంటి కార్యక్రమాలు క్రీడా రంగాన్ని బలోపేతం చేయడంతో పాటు క్షేత్రస్థాయిలో ప్రతిభను గుర్తించడంలో ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని గవర్నర్ తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతలో క్రీడలు కేవలం పతకాలకే పరిమితం కాకుండా వ్యక్తిత్వ వికాసానికి, ఆత్మవిశ్వాసానికి, జాతీయ ఐక్యతకు దోహదపడతాయని ఆయన పేర్కొన్నారు. ప్రతి గ్రామంలోని ప్రతి బాలబాలికకు క్రీడల్లో రాణించే అవకాశం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. యోగా, యుద్ధ కళలు వంటి భారతీయ సంప్రదాయాలు శరీరం,మనస్సు,ఆత్మల సమతుల్యతను పెంపొందించి శ్రేష్ఠత సాధనకు దోహదపడతాయని గవర్నర్ తెలిపారు. జాతీయ విద్యా విధానం--2020లో క్రీడలను ప్రధాన స్రవంతి విద్యలో భాగం చేయడం ద్వారా భవిష్యత్ విజేతలను తీర్చిదిద్దే దిశగా ముందడుగు పడిందన్నారు. విజేతలందరికీ అభినందనలు తెలిపిన గవర్నర్, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన నిర్వాహకులు, కోచ్‌లు, తల్లిదండ్రులు, యువ క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతిభను ప్రోత్సహిస్తూ, క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ బలమైన, ఐక్య భారతదేశ నిర్మాణానికి అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎంపీ డికె అరుణ మాట్లాడుతూ... గ్రామీణ యువతలోని క్రీడా ప్రతిభను వెలికితీసి, వారిని అంతర్జాతీయ స్థాయికి చేర్చేందుకు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ దోహదం చేస్తుంది. క్రీడలు దేశ యువత ను మోటివేట్ చేస్తూ సరైన దిశలో నడిపిస్తాయి. పీఎం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారు. మోదీ గారి చొరవ తో ఇటీవలి కాలంలో అంతర్జాతీయ స్థాయి క్రీడా పోటీల్లో దేశం ముందంజలో నిలుస్తుంది. ఖేల్ ఇండియా ద్వారా గ్రామీణా ప్రాంతాల క్రీడాకారులను ప్రోత్సాహం ఇస్తున్నట్లు తెలిపారు. మహబూబ్ నగర్ పార్లమెంట్ నియోజవర్గ పరిధిలో ఈ క్రీడలు ఈనెల 9 నుంచి 15 వరకు మండల స్థాయిలో, 15 నుంచి 20 వరకు అసెంబ్లీ స్థాయిలో, 21, 22 తేదీల్లో పార్లమెంటరీ స్థాయిలో నిర్వహించారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే శ్రీ యెన్నం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ జిల్లా ప్రజల తరపున, నగర ప్రజల తరపున గవర్నర్ గారికి హృదయపూర్వక స్వాగతం మరియు కృతజ్ఞతలు తెలిపారు. అనేక కార్యక్రమాలతో బిజీగా ఉన్నప్పటికీ దూర ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థులకు ప్రేరణనివ్వాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమానికి విచ్చేసినందుకు గవర్నర్‌కి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ మహోత్సవం ద్వారా విద్యార్థుల్లో టీంవర్క్, క్రమశిక్షణ, సామాజిక చైతన్యం వంటి విలువలు పెంపొందుతాయని ఆయన పేర్కొన్నారు. దేశంలో క్రీడల అభివృద్ధికి ప్రధానమంత్రి లినరేంద్ర మోదీలి , ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని తెలుపుతూ, ఒలింపిక్స్‌లో భారత్ అత్యధిక పతకాలు సాధించే లక్ష్యంతో పలు ప్రణాళికలు అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రి లిరేవంత్ రెడ్డిలి స్వయంగా ఫుట్ బాల్ క్రీడాకారుడు కాబట్టి రాష్ట్రంలో క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పారు. దేశానికి తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రతి క్రీడలో ప్రాతినిధ్యం వహించడమే కాదు, ఒలింపిక్ లాంటి క్రీడలో పాల్గొని పతకాలు దేశానికి అందించాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో శిక్షణ ఇచ్చేందుకు రాష్ట్రంలో స్పోర్ట్స్ యూనివర్సిటీ స్థాపన వంటి కార్యక్రమాలు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు. రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధులు అందరూ క్రీడలను ప్రోత్సహిస్తే యువతలో మంచి మార్పు వస్తుందని అన్నారు. గ్రామాలు, మండలాలు, పట్టణాల్లో క్రీడలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, క్రీడాకారులను ప్రోత్సహించే కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ మహోత్సవం వేలాది మంది క్రీడాకారుల భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసిన కార్యక్రమమని తెలిపారు. పాఠశాలలు విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలపై కూడా దృష్టి పెట్టాలని, పిల్లల్లో సాంస్కృతిక విలువలు, సంప్రదాయాలను పెంపొందించాలని సూచించారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన ప్రజాప్రతినిధులు, అధికారులు, క్రీడాకారులు, ఉపాధ్యాయులు, మీడియా ప్రతినిధులు మరియు ప్రతి ఒక్కరికీ ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో లిజిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తాలి నగర మేయర్ మమత, డిప్యూటీ మేయర్ సురేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనితా మధుసూదన్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ రెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు శ్రీ ఎన్. రామచందర్ రావు,ప్రధాన మంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్ పార్లమెంట్ ఇంచార్జి జనార్ధన్ రెడ్డి, అంతర్జాతీయ మహిళా క్రికెటర్లు డయానా డేవిడ్, గోంగిడి త్రిష రెడ్డి, మహిళల ప్రీమియర్ లీగ్ క్రికెటర్ త్రిష పూజిత, ఇతర ప్రజాప్రతినిధులు, క్రీడాకారులు, నిర్వాహకులు పాల్గొన్నారు. అంతకుముందు ప్రధానమంత్రి సంసద్ ఖేల్ మహోత్సవ్–2026 బహుమతుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొనేందుకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌజ్‌కు వచ్చిన రాష్ట్ర గవర్నర్‌కు ఎంపీ డికె అరుణ,జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా, ఎస్పీ డి జానకి పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు.



## ఆర్టీసీ కార్మికుల డిమాండ్లు న్యాయబద్ధమైనవే..

సమస్యలు పరిష్కారం అయ్యే వరకు సంపూర్ణ మద్దతు

జిల్లా ఉద్యోగుల ఐకాస చైర్మన్ దొంత నరేందర్

మెయిన్‌లో..

# వేసవి సెలవుల్లో పిల్లలపై దృష్టి సారించాలి

- ఈ 45 రోజులు సబ్జెక్టుపై అవగాహన పెంపొందించాలి
- తల్లిదండ్రులతో సమావేశంలో మెదక్ జిల్లా డీఈవో మధుమోహన్



**మెదక్ ఏప్రిల్ 24( జనం సాక్షి) :** హవేలీ ఘనపూర్ మండలం పరిధిలోని పీఎం శ్రీ ఉన్నత పాఠశాల కూచన్ పల్లిలో రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు గురువారం రోజు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాచారం మధు మోహన్ ఆధ్వర్యంలో తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ తల్లిదండ్రుల సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ జిల్లా విద్యాధికారి విజయ హాజరై విద్యార్థుల తల్లిదండ్రులు ఉద్దేశించి ప్రసంగిస్తూ ఎండాకాలం సెలవులు నేపథ్యంలో విద్యార్థుల తల్లిదండ్రులు పిల్లలపై దృష్టి సారించాలన్నారు. ఎండ తీవ్రత వల్ల ఎండ దెబ్బ తగిలే అవకాశం ఉందని పిల్లలను బయటకు పంపియకుండా ఇండ్లలోనే చదువుకునేలా చూడాలన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు 45 రోజులు వాళ్ళ సంబంధిత సబ్జెక్టుల్లో బేసిక్స్ కాన్సెప్ట్ వచ్చే విధంగా తల్లిదండ్రులు చూడాలని ఆమె అన్నారు. మధుమోహన్ మాట్లాడుతూ వచ్చే విద్యాసంవత్సరానికి ఎండాకాలం సెలవులను మంచి అవకాశం గా తీసుకుని ప్రతిరోజు కఠినమైన సబ్జెక్టులపై అవగాహన కల్పించుకోవడానికి ప్రయత్నం చేయగలరని అన్ని సబ్జెక్టులలో ముఖ్యమైన అంశాలను పట్టు సాధించాలని, మరియు టీవీలకు మొబైల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ఆయన అన్నారు. హవేలీ ఘనపూర్ న సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ సత్యనారాయణ మాట్లాడుతూ.. విద్యార్థులందరూ రేపటి నుండి ప్రారంభమవుతున్న ఎండాకాలం సెలవుల్లో విద్యార్థులందరూ క్రమశిక్షణతో ఇంటిలోనే ఉండి ఉదయము సాయంత్రం వేళ మాత్రమే ఇతర అంశాల పట్ల పాల్గొని ముఖ్యంగా వాహనాలు నడపడంలో శ్రద్ధ చూపించవద్దని ఒక మంచి అలవాట్లతో అన్ని సబ్జెక్టుల పైన కాన్సెప్ట్స్ పై అవగాహన కల్పించుకోవాలని ఆయన విద్యార్థుల ఉద్దేశించి అన్నారు. అనంతరం విద్యార్థులకు వారు గత సంవత్సరం సాధించిన ఫలితాలను ప్రోగ్రెస్ కార్డ్స్ రూపములో అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సీనియర్ ఉపాధ్యాయులు శివరాజ్, ఎల్ మల్లారెడ్డి, శ్రీనివాస్, సందీప్ కృష్ణ. శశి కుమార్ రెడ్డి, సంతోష్ కుమారి కృష్ణవేణి , గంగమణి ఉపాధ్యాయ బృందం, మెదక్ జిల్లా జి సి డి ఓ జగదీశ్వరి.. పెద్ద సంఖ్యలో విద్యార్థుల తల్లిదండ్రులు హాజరయ్యారు.

# మూడవ రోజు కూడా మోగని ఆర్టీసీ హారన్

**- తెలంగాణ వ్యాప్తంగా ఇబ్బందుల్లో ప్రయాణికులు**
**- ఆర్టీసీకి ఇచ్చిన హామీలు నెరవేర్చడంలో ప్రభుత్వం అహంకారపూరితంగా వ్యవహరిస్తుంది**
**- ఆర్టీసీ కార్మికుల ప్రాణాలు గాల్లో పోతున్నా ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తెలంగాణలో ఆర్టీసీ కార్మికులు తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేపట్టారు. ప్రభుత్వంతో జరిపిన చర్చలు విఫలం కావడంతో, ఆర్టీసీ జేఏసీ పిలుపు మేరకు ఏప్రిల్ 22 అర్ధరాత్రి నుంచి రాష్ట్రవ్యాప్తంగా బస్సులు నిలిచిపోయాయి. ఈ రోజుకు సమ్మె మూడవ రోజుకు చేరుకుంది. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు ఆరువేలకు పైగా బస్సులు డిపోలకే పరిమితమయ్యాయి. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం తాత్కాలిక సిబ్బందితో కొన్ని బస్సులను నడిపేందుకు ప్రయత్నిస్తోంది. ముఖ్యంగా కొన్ని ఎలక్ట్రిక్ బస్సులు, ప్రైవేట్ బస్సులు నడుస్తున్నాయి. ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయడం మరియు కార్మిక సంఘాల పునరుద్ధరణ వంటి పలు డిమాండ్ల పరిష్కారం కోసం కార్మికులు పట్టుబడుతున్నారు. బస్సులు అందుబాటులో లేకపోవడంతో జోగులాంబ గద్వాల బస్టాండ్‌లో ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పరీక్షలకు వెళ్లే విద్యార్థులపై కూడా ఈ ప్రభావం పడింది.





గద్వాలో జరుగుతున్న ఆర్టీసీ సమ్మెకు సంఘీభావంగా వివిధ రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాల నాయకులు పెద్ద ఎత్తున గేట్ ధర్నా నిర్వహించారు. వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగర్ దొడ్డి వెంకట రాములు, బీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య, తెలంగాణ ప్రజా ఫ్రంట్ నాయకులు శంకర్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో పాక్షికంగా నడుస్తున్న ఆర్టీసీ బస్సులు ఆర్టీసీ సమ్మె కారణంగా గద్వాలలో ఆర్టీసీ బస్సులు పాక్షికంగా నడుస్తున్నాయి. ఆర్టీసీ సమ్మె ప్రభావంతో ప్రయాణికులు, ముఖ్యంగా ఉద్యోగులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఉదయం నుంచే బస్టాండ్ వద్ద ప్రయాణికులు బస్సుల కోసం ఎదురుచూస్తున్నారు. అయితే ఆర్టీసీ జేఏసీ సమ్మెకు పిలుపునిచ్చినప్పటికీ గద్వాల ఆర్టీసీ డిపో నుంచి ప్రైవేటు డ్రైవర్ల సహాయంతో ఆయా ప్రాంతాలకు బస్సులు పాక్షికంగా నడుస్తున్నాయి.

**RTC డ్రైవర్, కండక్టర్లకు దరఖాస్తుల ఆహ్వానం :** ఆర్టీసీ డ్రైవర్, కండక్టర్లు అత్యవసరంగా దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ఆర్టీసీ ఆర్ఎం పి.సంతోష్ కుమార్ తెలిపారు. ఎంపికైన డ్రైవర్ అభ్యర్థులకు రోజుకు రూ.1000 కండక్టర్ అభ్యర్థులకు రోజుకు రూ.800 చొప్పున పారితోషకం అందజేస్తామని, ఉమ్మడి జిల్లాలోని అచ్చంపేట, కల్వకుర్తి, కొల్లాపూర్, మహబూబ్ నగర్, నాగర్ కర్నూల్,నారాయణపేట వనపర్తి, గద్వాల్, షాద్‌నగర్ డిపోల నుంచి ఆసక్తి గలవారు డిపో మేనేజరలను సంప్రదించాలన్నారు.

## ఆర్టిసి కార్మికులతో ప్రభుత్వం చర్చలు జరపాలి...
## ఆర్టీసీ న్యాయమైన డిమాండు పరిష్కరించాలి

**- బిఆర్ఎస్ నాయకులు శివరాజ్ పాటేల్**



**కృష్ణ, ఎప్రీల్ 24 (జనంసాక్షి) :** ఆర్టీసీ కార్మికులు న్యాయమైన పరిష్కరించాలని కృష్ణ మండలం బిఆర్ఎస్ నాయకులు గురుజాల్ శివరాజ్ పాటేల్ డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమ్మె ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యాసంస్థలకు సెలవులు ఇచ్చే సమయం కావడం, తీవ్రమైన ఎండల వల్ల ఇంటి బాటపట్టిన విద్యార్థులు, ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి ఆర్టీసీ కార్మికులతోచర్చలు జరిపివారి న్యాయమైన డిమాండ్లు పరిష్కరించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని కృష్ణ మండల బిఆర్ఎస్ పార్టీ నాయకుల తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కోరారు.

## ఆర్టిసి కార్మికులకు బీజేపీ నాయకుల సంఘీభావం



**నర్వ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఆర్టిసి కార్మికుల సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తూ సమ్మెకు వెళ్లాం అనే సరికి కాంగ్రెస్ ప్రభుత్వం కమిటీ పేరుతో ఇంకా సమస్యను తీవ్రతరం చేస్తుందని, వెంటనే కార్మికుల సమస్యలు పరిష్కరించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని బిజెపి రాష్ట్ర నాయకులు డా.బంగ్లా లక్ష్మికాంత్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు,కార్మికులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలియజేస్తున్నట్లు తెలిపారు. ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ గత ప్రభుత్వంలోనే కేబినెట్ ఆమోదం తెలిపి,జీవో, గెజిట్ ఇచ్చారని, ఎన్నికలకు ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిందే అమలు చేయమని ఆర్టీసీ కార్మికులు అడుగుతున్నారు అని, రెండున్నరేళ్లలో కాంగ్రెస్ పార్టీ చెప్పిన హామీలు అమలు చేయలేకపోయిందనే ఆర్టీసీ కార్మికులు సమ్మెకు దిగాల్సిన పరిస్థితి ఏర్పడిందని అన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రూ.3000 కోట్లు ప్రభుత్వం బకాయిలు పడింది దీంతో ఆర్టీసీ ఉద్యోగులకు డీఏలు,రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వకుండా నష్టం చేస్తున్నారని ఆరోపించారు,కార్మికులతో చర్చలు చేసి వారి న్యాయబద్ధమైన కోరికలు నెరవేర్చి, తక్షణమే మహాలక్ష్మి బకాయిలు చెల్లించాలని తెలంగాణ ప్రభుత్వాన్ని బంగ్ల లక్ష్మికాంత్ రెడ్డి డిమాండ్ చేస్తూ,ఆర్టిసి కార్మికులు సమ్యవనం పాటించాలని ఎవరూ తొందరపడి నిర్ణయాలు తీసుకోవద్దని మీకు భారతీయజనతా పార్టీ ఎప్పుడూ అండగా ఉంటుందని తెలియజేసారు.

## నేడు ఖిల్లాలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో పాల్గొననున్న ఎమ్మెల్యే మేఘా రెడ్డి

**- మండల నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొనాలి**
**- మూడవత్ రవి నాయక్ దిశా కమిటీ జిల్లా సభ్యులు**



**ఖిల్లా ఘనపురం, 24, ఏప్రిల్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండలంలో పలు గ్రామాలలో అభివృద్ధికి కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే తుడి మేఘా రెడ్డి పాల్గొననున్నారని కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు దిశా కమిటీ జిల్లా సభ్యులు మూడవత్ రవి నాయక్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మొదట తిరుమలైపల్లి ,వరికొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారని అక్కడి నుండి దాదాపు 17 గ్రామ పంచాయతీలలో ఇందిరమ్మ ఇళ్లు ప్రారంభంలో పాల్గొంటూ అనేక అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టనున్నారని కావున మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని ఎమ్మెల్యే పర్యటన కార్యక్రమాన్ని విజయవంతం చెయ్యాలని ఈ సందర్భంగా రవి నాయక్ కోరారు.

## ఉపాధి హామీ సామాజిక తనిఖీ పేరాలపై సమావేశం



**గట్టు, ఏప్రిల్ 24 (జనంసాక్షి) ;** గట్టు మండలం ఎంపీడీవో కార్యాలయంలో శుక్రవారం రోజు ఉపాధి హామీ సామాజిక తనిఖీలో వచ్చిన పేరాల పైన సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో సామాజిక తనిఖీ పేరాలలో భాగంగా 2900 పెండింగ్ పేరాలు ఉన్నాయని ఇట్టిపెండింగ్ పేరాలను ఈ నెల చివరి వరకు పూర్తి చేయాలని సమావేశంలో మాట్లాడారు. ఈ సమావ్యేశంలో ఎంపీడీవో చెన్నయ్య, జిల్లా అధికారి ఏవివో పాండు యాదవ్, గోవర్ధన్ రెడ్డి, ఏపీవో స్వామి,పంచాయతీ కార్యదర్శులు, టీఏలు మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

## అయిజ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ క్లీన్‌స్వీప్

**- కో-ఆప్షన్ సభ్యుల ఎన్నిక ఏకగ్రీవం**




**అయిజ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** అయిజ మున్సిపాలిటీలో కో-ఆప్షన్ సభ్యుల ఎన్నికల ప్రక్రియ ఏకపక్షంగా సాగింది. మున్సిపల్ చైర్మన్ సీఎం సురేష్ నేతృత్వంలోని ప్యానెల్ అభ్యర్థులందరూ ఏకగ్రీవంగా ఎన్నికై సంచలనం సృష్టించారు. ఈ ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులకు వ్యతిరేకంగా లేకపోవడంతో, ఎన్నికల అధికారులు వారందరినీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ప్రకటించారు. ఎన్నికైనవారు సువర్ణ మల్లికార్జున రెడ్డి జనరల్ మహిళా, మౌలా,కటికే శంషాద్ బేగం మైనార్టీ మహిళా, నాగన్న గౌడ్ జనరల్ స్థానం. ఈ గెలుపుతో అయిజ మున్సిపాలిటీలో బిఆర్ఎస్ పార్టీ పట్టు మరోసారి సుస్థిరమైంది. అధికారుల సమక్షంలో ధ్రువీకరణ పత్రాలను అందుకున్నారు. మున్సిపల్ కమిషనర్ సైదులు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రక్రియ నిర్వహించబడింది. మేనేజర్ అశోక్ రెడ్డి, కూడా పాల్గొని ఈ ప్రక్రియను పర్యవేక్షించారు. అనంతరం ఎన్నికైన సభ్యులకు చైర్మన్ సీఎం సురేష్ , వైస్ చైర్మన్ మాల నర్సింహులు సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు.

## కోటకొండలో కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన సదాశివరెడ్డి



**నారాయణపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి):** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వరి కొనుగోలు కేంద్రాలను శుక్రవారం నారాయణపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సదాశివారెడ్డి ప్రారంబించారు. కోటకొండ ఐకెపి మహిళా సంఘం 1 ఆధ్వర్యంలో ఒక వరి కొనుగోలు కేంద్రం, అభిరామి రైతు ఉత్పత్తి దారుల ఆధ్వర్యంలో మరో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులందరూ వరి కొనుగోలు కేంద్రాల దగ్గరికి వరి పంట ఇవ్వాలని ప్రభుత్వం రైతులకు లాభాదాయక మద్దతు ధర ఇస్తుందని కాబట్టి రైతులందరూ వరి పంట కొనుగోలు కేంద్రాలకే వరి పంట ఇవ్వాలని, రైతులకు ఆయన విజ్ఞప్తి చేశారు రైతులకు , రైతులు తమకు ఎలాంటి ఇబ్బందులు ఉన్నా మా దృష్టికి తీసుకురావాలని అన్నారు , అలాగే వరి కొనుగోలు కేంద్రాలు వారు కూడా రైతులకు ఎలాంటి ఇబ్బందులు రాకుండా రైతులు వచ్చిన వారికి తాగడానికి మంచినీరు సంచులు అన్ని అందుబాటులో ఉంచాలని వారికి కూడా సూచన చేశారు, ఈ కార్యక్రమంలో కోటకొండ సర్పంచ్ వెంకట్రాములు గౌడ్, మాజీ సర్పంచ్ జయలక్ష్మి, తిరుమలాపురం సర్పంచ్ లక్ష్మయ్య ఉపసర్పంచ్ రాజు ఊట కుంట తండా సర్పంచ్ వెంకట నాయక్, బండ గుండ సర్పంచి రాంచందర్,అభంగాపురం సర్పంచ్ రవి, అధికార ప్రతిపక్షాల అన్ని గ్రామాల తాజా మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు

## వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి ప్రభుత్వ పండుగల జాబితాలో చేర్చడం హర్షణీయం

**- ఆర్యవైశ్య సంఘం మండల అధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్తా**

**మిడ్జిల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారిక పండుగల జాబితాలో చేర్చడం పట్ల ఆర్యవైశ్య సమాజం హర్షం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా పాలమూరు జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు ఎన్నం సత్యనారాయణ గుప్త మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఆర్యవైశ్యుల ఆధ్యాత్మిక విశ్వాసాలకు గౌరవం కల్పించినట్లుగా ఉందన్నారు. ఆర్యవైశ్యుల ఆత్మగౌరవానికి, సాంప్రదాయాలకు ప్రాధాన్యం ఇస్తూ ఈ నిర్ణయం తీసుకున్నందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రివర్గ సభ్యులకు, అలాగే ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదేవిధంగా, భవిష్యత్తులో ఆర్యవైశ్యుల సంక్షేమానికి మరిన్ని చర్యలు చేపట్టి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, చిన్న వ్యాపారులకు రుణ సౌకర్యాలు పెంపు, విద్యార్థులకు ప్రత్యేక విద్యా సహాయం, వాసవి ఆలయాల అభివృద్ధికి నిధులు కేటాయించడం వంటి అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు. ఈ సందర్భంగా మిడ్జిల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ వాసవి జయంతిని అధికారిక పండుగగా గుర్తించడం ద్వారా ప్రతి సంవత్సరం సమాజం ఘనంగా వేడుకలు నిర్వహించుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిడ్జిల్ మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులు, కార్యదర్శులు మరియు సభ్యులు పాల్గొని రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలను పరిశీలించిన ఎంపీడీఓ



**వెల్దండ ఎప్రిల్ 24 (జనంసాక్షి) :** వెల్దండ మండల పరిధిలోని కొట్ర గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకొని గృహప్రవేశం కొరకు సిద్ధంగా వున్న లబ్ధిదారుల ఇండ్లను శుక్రవారం ఎంపీడీవో ఈసం కృష్ణయ్య పరిశీలించారు.ఇండ్లు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసుకొని గృహప్రవేశ కార్యక్రమాన్ని పూర్తి చేసుకొనుటకు తగిన సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భనలో ఏఈ పల్లవి, హౌజింగ్ ఏఈ భాస్కర్, పంచాయతీ కార్యదర్శి పాల్గొనడం జరిగింది. అలాగే ప్రభుత్వం మన మండలానికి లక్ష్యంగా నిర్ణయించిన మేరకు అన్ని గ్రామాల్లో 26 ఎప్రిల్ 2026 లోపు గృహ ప్రవేశాలు పూర్తి చేయుటలో అన్ని గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు పంచాయతీ కార్యదర్శులు సహకరించాలని ఎంపీడీవో కోరారు.

## నంగునూరు మండల విద్యాధికారిగా పి.శ్రీనివాస్ రెడ్డి



**నంగునూరు, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** నంగునూరు మండల విద్యాధికారిగా పి.శ్రీనివాసరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం మండల వనరుల కేంద్రంలో బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ ఎంఈవో విధులు నిర్వహించిన తగిరెడ్డి దేశిరెడ్డి సెలవుపై అమెరికా పర్యటనకు వెళ్లారు. దీంతో కొండపాక మండల విద్యాధికారి పి.శ్రీనివాస రెడ్డికి నంగునూరు మండల విద్యాధికారిగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ జిల్లా విద్యాధికారి ఎల్లెంకి శ్రీనివాసరెడ్డి శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో పి.శ్రీనివాస రెడ్డి శుక్రవారం నంగునూరుకు వచ్చి మండల వనరుల కేంద్రంలో ఎంఈవో గా బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీ సిబ్బంది ఎంఐఎస్ కోఆర్డినేటర్ రజిత, సీసీఓ మధుసూదన్, సీఆర్పీలు దాసరి పెంటయ్య, మోహన్ బాబు, రేణుక ఉపాధ్యాయ సంఘాల నేతలు ఎర్ర పార్థ సారథి, కత్తుల రాంరెడ్డి, గడీల శ్రీకాంత్, అనుముల వీరేశం, పులగుర్ల రాజేశ్వర్ రెడ్డి బిక్షపతి, చంద్రం, నాగయ్య, మండల ఉపాధ్యాయులు నూతనంగా అదనపు బాధ్యతలు చేపట్టిన ఎంఈవో శ్రీనివాస రెడ్డిని సన్మానించారు.

## ఖిల్లా తహశీల్దార్ కార్యాలయాన్ని పరిశీలించిన జిల్లా అదనపు కలెక్టర్ టి.వినోద్ కుమార్





**ఖిల్లా ఘనపురం,24, ఏప్రిల్, (జనంసాక్షి) :** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయాన్ని శుక్రవారం జిల్లా జే.సి టి.వినోద్ కుమార్ సాధారణ తనిఖీల్లో భాగంగా ఖిల్లా తహసిల్దార్ కార్యాలయం సందర్శించి వివిధ రికార్డులను పరిశీలించారు అనంతరం విలేకరులతో మాట్లాడుతూ సమస్యలతో తాసిల్దార్ కార్యాలయం వచ్చే బాధితుల పట్ల కార్యాలయ సిబ్బంది మర్యాదపూర్వకంగా ప్రవర్తించి వారికి ఉన్న సమస్యలను పరిష్కరించే విధంగా అధికారులు వ్యవహరించాలని అలాగే సాదా బైనామా బాధితుల వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి వారికి తగు న్యాయం చేయాలని ఈ సాదా బైనామాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మండల తాసిల్దార్ ప్రతి లబ్దిదారిని ఫైలు క్షుణ్ణంగా పరిశీలించాలని అన్నారు. అతి త్వరలోనే వడ్ల కొనుగోలు కేంద్రాలను మండల కేంద్రంలో ప్రారంభ అవుతాయని ఇప్పటికే 382 వరి కొనుగోలు కేంద్రాలు అవసరమని నిర్ధారించాము. 103 వరి కొనుగోలు కేంద్రాలు అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు, కల్యాణ లక్ష్మి షాది ముబారక్‌ల ఫైల్స్‌పై నిర్లక్ష్యం చేయవద్దని గిర్దావర్లకు సూచించారు, నిత్యం ప్రజలకు అధికారులు అందుబాటులో ఉండాలని అధికారులు సమన్వయం పాటించి ప్రజలకు తగు న్యాయం చేసే విధంగా చూడాలని ఈ సందర్భంగా జెసి టీ. వినోద్ కుమార్ తెలిపారు. అనంతరం తహసీల్దార్ బి. సుగుణ జె సి వినోద్ కుమార్ కు శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాసిల్దార్ లక్ష్మీకాంత్, ఆర్ ఐ తిరుపతయ్య తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# పర్యావరణ యోధుల రక్షణకు తక్షణ చర్యలు చేపట్టాలి

**- పర్యావరణవేత్త దుశ్చర్ల సత్యనారాయణపై దాడిని ఖండించిన నేచర్ ఫ్రెండ్స్ సొసైటీ**



**నాగర్‌కర్నూల్ జిల్లా బ్యూరో, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** సూర్యాపేట జిల్లా, మోతే మండలం, రాఘవాపురం గ్రామానికి చెందిన ప్రముఖ పర్యావరణవేత్త, జలసాధన సమితి వ్యవస్థాపకులు దుశ్చర్ల సత్యనారాయణపై జరిగిన దాడిని నేచర్ ఫ్రెండ్స్ ఎన్విరాన్‌మెంట్ డెవలప్‌మెంట్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా కమిటీ తీవ్రంగా ఖండించింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు జెట్టి రమేష్ మాట్లాడుతూ, దుశ్చర్ల సత్యనారాయణ పర్యావరణ పరిరక్షణకు అంకితభావంతో పనిచేస్తూ సుమారు 70 ఎకరాల బీడు భూమిని సస్యశ్యామలం చేసి హరిత వనంగా మార్చడం గొప్ప సేవ అని తెలిపారు. అలాంటి పర్యావరణ యోధుడిపై దాడి జరగడం అత్యంత బాధాకరమని, ఆందోళనకరమని అన్నారు.ఇది కేవలం ఒక వ్యక్తిపై జరిగిన దాడి కాదని, ప్రకృతిని కాపాడే ప్రతి ఒక్కరిపై జరిగిన దౌర్జన్యమని వారు పేర్కొన్నారు. పర్యావరణ పరిరక్షకులే సురక్షితంగా లేని పరిస్థితి ఉంటే, భవిష్యత్తు ఎంత ప్రమాదంలో ఉందో ఈ ఘటన స్పష్టంగా తెలియజేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులను కోరుతూ వారు కింది డిమాండ్లు చేశారు. దాడికి పాల్పడిన నిందితులను వెంటనే గుర్తించి అరెస్ట్ చేయాలని, చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని,బాధితుడికి మెరుగైన వైద్యం మరియు భద్రత కల్పించాలని,పర్యావరణ పరిరక్షకుల కోసం ప్రత్యేక రక్షణ వ్యవస్థను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.అడవులను, ప్రకృతిని కాపాడేవారు సమాజానికి మరియు భవిష్యత్తు తరాలకు సేవ చేస్తున్న మహనీయులని, అలాంటి వారిని రక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు స్పష్టం చేశారు. పర్యావరణ యోధులపై దాడులు జరగడం అంటే మన భవిష్యత్తుపైనే దాడి చేసినట్లేనని హెచ్చరించారు.దుశ్చర్ల సత్యనారాయణ త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు శ్రీనివాస్, పాల్గొని ఘటనను తీవ్రంగా ఖండించారు.

## మీ అబద్ధపు ప్రచారం ప్రజల ముందుంచుదాం : దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి

**- ఎమ్మెల్యే జిఎంఆర్‌కు సవాల్ విసిరిన ఆల**
**- నల్లమట్టిలో అవినీతి జరగలేదు స్వామి మీద ఒట్టేసి చెప్తున్నా**
**- కేసులతో భయపెట్టడం మానుకో**
**- అబద్దాలతో కాదు అభివృద్ధి చేసి చూపెట్టూ మహబూబ్ కరస్పాండెంట్**



**ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** నా అభివృద్ధి నీ అవినీతి ఏంటో కురుమూర్తి స్వామి దగ్గరకు రా ప్రజల ముందు ఉంచుదాం అని దేవరకద్ర మాజీ శాసన సభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి సవాల్ విసిరారు. శుక్రవారం దేవరకద్రలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలలో ఏ పనీ చేయకపోగా జనాల్లో అవస్తవాలను ప్రచారం చేస్తున్నారు అని అన్నారు. చదువుకున్న వారు ఎమ్మెల్యేలుగా ఉంటే ప్రాంతం అభివృద్ధి జరుగుతుందని జనం భావిస్తున్నారు కానీ నీవు చెప్పే అబద్దాలు చూసి నవ్వుకుంటున్నారని అయన ఎద్దేవా చేశారు. నేను ఓ సివిల్ ఇంజనీర్‌గా స్వంతంగా ఎన్నో పనులకు శ్రీకారం చుట్టిన రెండు పెద్ద వాగులు సజీవంగా ఉంచాలని ఎన్నో చెక్ డ్యాములు కట్టించిన అని తెలిపారు. కెఎల్ఐ నుంచి సాగునీటికోసం కాల్వ తవ్వి నాలుగేళ్లుగా సాగునీరు ఇస్తున్నాం అని కానీ ఈ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి కూడా చదువుకున్నరు మీ అడ్వకేట్ నీ చదువు కేవలం ఉద్యమ నేతలు బిఆర్ఎస్ నాయకులపై FIRలకు కేసులకు దబాయింపులకు ఉపయోగిస్తున్నాడని, ప్రతీ సారి నల్లమట్టి స్కాం అంటున్నావ్ నేను కురుమూర్తి స్వామి పై ఒట్టు వేసి చెబుతున్నా ఒక్క అవినీతి కూడా జరగలేదని నీవు కూడా రా అక్కడే తేల్చుకుందాం నేను ప్రమాణం చేస్తా అని సవాల్ విసిరారు. ప్రభుత్వాన్ని ఒప్పించి కాంట్రాక్టర్లను నమ్మకం కుదిర్చి ప్రభుత్వానికి నష్టం లేకుండా చేసిన అని తెలిపారు. ఐథనల్ కంపెనీ నుంచి ఒక్క రూపాయి కూడా కమీషన్ తీసుకోలేదని నా నిజాయతి దేవరకద్ర ప్రజలకు తెలుసన్నారు.నీవు చెబుతున్నావ్.. ఇపుడు రాజీనామా చేస్తే యాభై వేల ఓట్లతో గెలుస్తానంటున్నావు నీవు రాజీనామా చేసి మళ్ళీ గెలిస్తే నేను శాశ్వతంగా రాజకీయాల్లో పోటీ చేయను అని మరో సవాల్ విసిరారు. అబద్ధపు ప్రచారం బంద్ చేసి అభివృద్ధి పై దృష్టి సారించాలని హితవు పలికారు. నేను మా నాయన పేరుతో రాజకీయాలకు వచ్చిన ఐదేళ్లు ఉద్యమంలో పదేళ్లు ప్రభుత్వంలో ఉన్నా ఏనాడు పరుష పదజాలం వాడకుండా మాట్లాడిన ప్రతిపక్షంగా మేము విమర్శిస్తున్నాం మీరు జవాబు చెప్పండి అంతే కాని పద్ధతి తప్పి మాట్లాడితే.. డిసెంబర్ 9 వరకు టైమ్ ఇస్తున్నా భాష మార్చుకోకుంటే ఆ రోజు నుంచి నేను మాట్లాడే పదాలకు నీవు తట్టుకోలేవు అని ఘాటుగా విమర్శించారు. నన్ను జైలుకు పంపిస్తా అంటున్నావ్ నీకు ఏమి చేతనైతే అది చేసుకో భయపడేది లేదు అని అన్నారు. నీ తమ్ముడు కట్టిన చెక్ డ్యాములు కూలినై మేము చెక్ డ్యాములు కడితే విమర్శించినవ్.. మరి మీ తమ్ముడు కడితే ఏమీ కాదా అని సూటిగా ప్రశ్నించారు. నీవు తెచ్చిందే ఒక్క ఇంటిగ్రేటెడ్ స్కూల్ అని దాన్ని కట్టే స్థలం మార్చాలని జనం అడుగుతున్నారు అని అన్నారు. నేను బ్రిడ్జిలు తెస్తే నీవు పలకలు పెట్టుతున్నావ్ నేను మా ప్రభుత్వంలో తీసుకువచ్చిన పనులు ఇప్పటికీ ఎందుకు ముందుకు సాగడంలేదు అని అయన ప్రశ్నించారు. ఇప్పటినుంచి. దేవరకద్ర ఎమ్మెల్యే ఏమి మాట్లాడుతున్నాడో అన్నీ రాసి పెట్టుకున్నాం ,నీవు ఏ టైమ్‌కి కురుమూర్తి స్వామి వద్దకు వస్తావు చెప్పు నేను వస్తాను అని సవాల్ విసిరారు. నీవు చేసిన యవ్వారాలు అన్ని నాతో ఉన్నాయని నీలో మార్పు రాకపోతే వీడియోలతో సహా బహిర్గతం చేస్తా అని తెలిపారు. ఎమ్మెల్యే ఐథనల్ కంపెనీ తీసివేస్త అంటున్నారు సంతోషమే ,కానీ స్కూల్ మాత్రం అందరికీ అందుబాటులో ఉండే విధంగా నిర్మించాలని కోరుకుంటున్నాం అని తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ నాయకులూ జెట్టి నరసింహా రెడ్డి, శ్రీకాంత్ యాదవ్, నరేందర్ రెడ్డి, రఘు, చల్మారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు, సర్పంచులు, బిఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నాయకులు కల్లబొల్లి మాటలు ఎవరు నమ్మరు

**- మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్**



**ఖిల్లా ఘనపురం, 24, ఏప్రిల్, (జనంసాక్షి):** ఖిల్లా ఘనపురం మండల కేంద్రంలోని స్థానిక పాత్రికేయుల భవనంలో శుక్రవారం బిఆర్ఎస్ పార్టీ మండల నాయకుల సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో మాజీ ఎంపీపీ కృష్ణ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ,, నిన్న కాంగ్రెస్ నాయకులు ప్రెస్ మీట్ లో మాట్లాడిన విధానం సరికాదని గణపసముద్రం రిజర్వాయర్ లో భూమిని కోల్పోతున్న భూ బాధితులకు అండగా ఉండేది బి ఆర్ ఎస్ పార్టీ కాంగ్రెస్ నాయకుల మాటలు రైతులు నమ్మడం లేదని అర్థం పర్థం లేని మాటలు ప్రెస్‌మీట్‌లలో వాగుతున్నారని అన్నారు, శాసనసభ ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ప్రస్తుత ఎమ్మెల్యే మెగా రెడ్డి నన్ను ఎమ్మెల్యే ను చేయండి రిజర్వాయర్ లో భూమిని కోల్పోతున్న రైతుల ఎకరానికి 20 లక్షలు ప్రభుత్వం చే అందిస్తామని మాటలు చెప్పి ఈనాడు ఎమ్మెల్యే మాట మార్చి ఎకరానికి 12,60 లక్షలు ఇస్తామని చెప్పి రైతులను మోసం చేశారని గతంలో బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు భూమిని కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం కింద పదకొండు లక్షల పైన ఇస్తామని చెప్పడం జరిగింది అని ఆ జీవో ఈ జి ఓ అని చెప్పి మండల ప్రజలను ఇటు రైతులను తప్పుదోవ పట్టే విధంగా వ్యవహరిస్తున్న స్థానిక కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు వ్యవహార శైలి వారి మాటలు ఎవరు నమ్మరు అర్థంపర్థం లేని జీవోలు చూపి రైతులలో గందరగోళం సృష్టించడానికి ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధిపై చర్చకు సిద్ధమ ఆని కాంగ్రెస్ నాయకులు అంటున్నారు మేము కూడా సిద్ధం అని పాత్రికేయుల తరపున వారికి విన్నవిస్తున్నాము మీ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి పనులపై చర్చిద్దాం మా ప్రభుత్వం ఉన్నప్పుడు జరిగిన అభివృద్ధి పనులపై చర్చలు జరాపుదాం మీరు సిద్ధమా అని ఈ సందర్భంగా ఎంపీపీ కృష్ణ నాయక్ సవాల్ చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు రాళ్ల కృష్ణయ్య, మాజీ సర్పంచ్ కృష్ణయ్య గౌడ్, వార్డు సభ్యులు కురుమయ్య, ఆంజనేయులు గౌడ్, ప్రతాప్ ,మహేందర్, సురేందర్, పీన నాయక్, రవీందర్ రెడ్డి, మల్లేష్, మాన్య నాయక్, బుచ్చిబాబు గౌడ్, ఉప్పరపల్లి సర్పంచ్ బాలరాజు దేవరకొండ, రవి నాయక్, గొడుగు సత్యం, శ్రీను నాయక్, గోపాల్, మాన్య, తదితరులు పాల్గొన్నారు.

# ఆర్.టి.సి కార్మికులారా అధైర్యపడకండి - ఆత్మహత్యలు చేసుకోకండి

**- సమ్మె రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కు**

**- ఆర్.టి.సి కార్మికుల న్యాయమైన సమ్మెకు మాజీ మంత్రివర్యులు సంఘీభావం**





**వనపర్తి రూరల్, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** ఆర్.టి.సి కార్మికులు చేస్తున్న మూడవరోజు సమ్మెకు మాజీ మంత్రి శుక్రవారం తమ సంపూర్ణ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా రవాణా వ్యవస్థ రూపకల్పన చేసింది నిజాం నవాబు అని అన్నారు. అనాటి నుండి ఆర్.టి.సి కి వేల కోట్ల ఆస్తులు కలిగి ఆర్.టి.సి సంస్థ ఎదిగిందని అన్నారు. అటువంటి ఆర్.టి.సి సంస్థ కె.సి.ఆర్ హయాములో ఆర్.టి.సి కార్మికుల సంక్షేమం కోసం ఆస్తుల పరిరక్షణ కోసం ప్రభుత్వం కృషి చేసిందని తెలిపారు. ఆర్.టి.సి సంస్థను ప్రభుత్వంలో విలీనం చేయడానికి చట్టాన్ని రూపొందించి గవర్నర్ అనుమతి కోసం పంపడం జరిగింది కాని నాటి గవర్నర్ కాలయాపన వల్ల సాధ్యం కాలేదని వివరించారు. వేతన సవరణ 44శాతం అందించింది కూడా కె.సి.ఆర్ గారని కొనియాడారు. ప్రజాస్వామ్యంలో సమస్యల పరిష్కారం కోసం పోరాడడం మన ప్రాథమిక హక్కు అటువంటి ప్రాథమిక హక్కును కూడా నేటి ప్రభుత్వం ఉక్కుపాదంతో అణగ తొక్కడాన్ని తీవ్రంగా ఖండించారు. ఆర్.టి.సి కార్మికులు గతములో సమ్మె చేస్తే మేము అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వంలో సంస్థను విలీనం చేస్తామన్న రేవంత్ రెడ్డి మాట నిలుపుకొని వెంటనే ఆర్.టి.సి కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆర్.టి.సి కార్మికుల ఆందోళనకు సంపూర్ణంగా అండగా ఉంటూ పోరాటం చేస్తామని నిరంజన్ రెడ్డి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి జె.ఏ.సి కన్వీనర్ విశ్వనాథం, బొబ్బిలి. ప్రేమ్ కుమార్, పెద్దముక్కుల.రవి, చలపతిరెడ్డి, బి.ఎస్.నారాయణ, గోకం . భాస్కర్, నాయకులు గట్టు యాదవ్, వాకిటి శ్రీధర్, నందిమల్ల.అశోక్, శ్రీకర్ గౌడ్, ప్రేమ్ నాథ్ రెడ్డి, సూర్యవంశం.గిరి తదితరులు వారి వెంట ఉన్నారు.

# ఆర్యవైశ్యులను గుర్తించిన కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**- ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో కృతజ్ఞత సభ**

**26న వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని విజయవంతం చేద్దాం**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని అధికారికంగా ప్రకటించడంతో ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ ఆధ్వర్యంలో సంగారెడ్డిలోని ఐబీలో కృతజ్ఞత సభ శుక్రవారం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ వనిత మాట్లాడుతూ.. వాసవి కన్యకాపరమేశ్వరి జయంతి అధికారకంగా ప్రకటించడం హర్షనీయమని చెప్పారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాసవి మహా సంస్థాన్ చైర్మన్ తోపాజి అనంత కిషన్ మాట్లాడుతూ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతిని ప్రభుత్వం అధికారికంగా ప్రకటించడానికి స్వాగతిస్తున్నట్లు చెప్పారు. 26వ తేదీన ఉదయం 10 గంటలకు ప్రభుత్వ అత్యధిక నుంచి కలెక్టర్ కార్యాలయం వరకు బైక్ ర్యాలీ జరుగుతుందని పేర్కొన్నారు. కలెక్టర్ కార్యాలయంలో సభ జరుగుతుందని చెప్పారు. వాసవి జయంతిని అధికారికంగా ప్రకటించేందుకు కృషిచేసిన ఆర్యవైశ్య కార్పొరేషన్ కాల్వ సుజాతకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో సంగారెడ్డి మున్సిపల్ చైర్మన్ వనిత సంతోష్ వివిధ కౌన్సిలర్లు జిల్లా అధ్యక్షుడు బెజగం శ్రీనివాస్, కౌన్సిలర్ తోపాజి వీణ, టీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు బండారు యాదగిరి, కిరాణ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు మిర్యాల పాండురంగం, ప్రధాన కార్యదర్శి అక్షంతల మదన్మోహన్, మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనుముల సంతోష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు మ్యాడం రాధా కిషన్, జూలకంటి బుచ్చిలింగం, వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ వైస్ ప్రెసిడెంట్ పుల్లూరి ప్రకాష్, వాసవి మహాసంస్థాన్ ప్రధాన కార్యదర్శి ఇల్లింతల రాజు, కోశాధికారి జూలకంటి మల్లేశం, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు కొంపల్లి విద్యాసాగర్, ప్రధాన కార్యదర్శి నామ భాస్కర్, యువజన విభాగం అధ్యక్షుడు తోపాజి హరీష్, మహిళా విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు తోపాజీ తేజవతి, పట్టణ అధ్యక్షురాలు అక్షంతల కృష్ణవేణి పాల్గొన్నారు.

## వేసవి సెలవులను పిల్లలతో జాగ్రత్త : స్థానిక ఎస్సై జె.నరేష్ కుమార్



**వీపనగుండ్ల ఏప్రిల్ 25 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులకు వేసవి సెలవులు ఇచ్చినందును పిల్లలతో తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. వేసవి సెలవులు ఉన్నందున పిల్లలు ఈత కోసం బావి, చెరువులను వెళ్లి అవకాశం ఉన్నందున పిల్లలు ప్రమాదపు దారిన పడే అవకాశం ఉన్నందున తల్లిదండ్రులు జాగ్రత్తగా ఉండాలని సలహా ఇచ్చారు. వేసవి సెలవులలో విద్యార్థులను ఫోన్ లకు దూరంగా ఉంచుతూ సాంస్కృతిక కార్యక్రమాలు, మెదడుకు మేత, గణితం పజిల్స్, ఆచార సాంప్రదాయాల గురించి వివరించాలని అన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు క్రీడలలో శిక్షణ ఇప్పించే విధంగా చూడాలని అన్నారు.

## ఘనంగా నేషనల్ స్కిప్పింగ్ డే



**మక్తల్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఏప్రిల్ 24, నేషనల్ స్కిప్పింగ్ డే ను (తాడును దాటుతూ ఎగురుట) పురస్కరించుకొని, జిల్లా సైకిలింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో 8 నుండి 14 సంవత్సరాల మధ్యన గల బాలికలకు స్కిప్పింగ్ తాడు ఆట పోటీలు నిర్వహించారు. 10 సంవత్సరాల లోపు బాలికల ప్రథమ స్థానం ఈ.లావణ్య ద్వితీయ స్థానం ఎం.నిహారిక, తృతీయ స్థానం ఏం. సమంత, 12 సంవత్సరాల లోపు ప్రథమ స్థానం రాజేశ్వరి, ద్వితీయ స్థానం కీర్తి సింధుజ, తృతీయ స్థానం పవిత్ర, 14 సంవత్సరాల లోపు ప్రథమ స్థానం అమృత వర్షిని, ద్వితీయ స్థానం కె. హర్షిత, తృతీయ స్థానం మహాలక్ష్మి, విజేతలకు బి.గోపాలం మెమొంటోస్, బాలికలకు మెడల్స్ అందజేసి అభినందించారు. అనంతరం బి.గోపాలం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఇలాంటి కార్యక్రమాలు ఎవరు నిర్వహించరని, తాను సొంత ఖర్చులతో నిర్వహించి క్రీడాకారులను ప్రోత్సహిస్తున్నానని, చిన్న పెద్ద తేడా లేకుండా స్కిప్పింగ్ చేయడం వలన శరీరానికి, ఆరోగ్యానికి అద్భుతమైన ప్రయోజనాలు కలుగుతాయన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైకిలింగ్ ఉపాధ్యక్షులు అంబదాస్, అబ్దుల్ రవూఫ్ పాల్గొన్నారు.

## టిపిటియఫ్

## రాష్ట్ర విద్యాసదస్సు గోడపత్రిక ఆవిష్కరణ

**- మండల విద్యాధికారి ఉమారాణి**



**కొల్చారం, ఏప్రిల్ 24, (జనంసాక్షి):** 30వ తేది సుందరయ్య విజ్ఞానన కేంద్రం హైదరాబాద్ లో జరిగే టి పి టి యఫ్ రాష్ట్ర విద్యాసదస్సు కు అధిక సంఖ్య లో ఉపాధ్యాయులు, విద్యభిమానులు పాల్గొని విద్యాసదస్సు విజయవంతం, చేయాలనీ, ఇలాంటి సదస్సుల్లో విద్యారంగం ఎదుర్కొంటున్నా సవాళ్లు, దేశ రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, సామాజిక స్థితిగతులు, అనేక అంశాల పట్ల చైతన్యం వస్తుందని, ఉపాధ్యాయులు విద్యాభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని విజయ వంతం చేయాలనీ గోడ పత్రిక ఆవిష్కరణ సందర్భంగా కూల్చారం యం ఈ ఓ ఉమారాణి టిపిటియఫ్ రాష్ట్ర కౌన్సిలర్ వి.సంగయ్యలు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో వీరుకుమార్ చారి, బాబు సిద్దిరాములు, ఎల్లేశం, లక్ష్మీ నారాయణ, పోచయ్య, శ్రీనివాస్, ప్రియాంక, షాకీర్. మాధవి, బిందు సరిత, శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి



**నర్సాపూర్ ఏప్రిల్ 24 (జనంసాక్షి):** నర్సాపూర్ మండల పరిధిలోని లింగాపూర్ గ్రామంలో విషాదం నెలకొంది. లాలు తాండకు చెందిన దేవసోత్ శంకర్ 41సం" అనే రైతు తన సొంత పొలం వద్ద బోర్‌వైర్లు సరిచేస్తుండగా ప్రమాదవశత్తు విద్యుత్ షాకు గురై అక్కడికక్కడే మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది గమనించిన స్థానికులు వెంటనే ఆయనను నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. రైతు మరణంతో గ్రామంలో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# వార్డు సభ్యులకు శిక్షణా తరగతులు



**నార్సింగి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రైతు వేదికలో ఈ నెల 20 వ తేదీ నుండి కొనసాగుతున్న వార్డు సభ్యుల శిక్షణ తరగతులు శుక్రవారం ముగిశాయి. మండలంలోని తొమ్మిది గ్రామ పంచాయతీ ల పరిధిలోని 80 మంది వార్డు సభ్యులకు విధులు, బాధ్యతలు, పంచాయతీ రాజ్ చట్టంపై అవగాహన కల్పించినట్లు ఇంచార్జి ఎంపీడీవో చిన్నారెడ్డి తెలిపారు. శిక్షణ అనంతరం ఎంపీడీవో చిన్నారెడ్డి వార్డు సభ్యులకు శిక్షణ సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎం.పీ.ఓ సయ్యద్, టీ.ఓ.టీ లు లింగప్ప, సోమేశ్ కుమార్, పాషా, పర్వీన్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

## మెదక్ జిల్లాలో

## ఆర్టీసీ కార్మికుల సమ్మె మూడో రోజుకు చేరుకుంది

**మెదక్ మున్సిపాలిటీ ఏప్రిల్ 24, (జనంసాక్షి) :**

కార్మికుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం సాగుతున్న ఈ పోరాటం జిల్లావ్యాప్తంగా ఉధృత రూపం దాల్చుతోంది. ఇందులో భాగంగా వరంగల్ జిల్లా నర్సంపేట బస్టాండ్ వద్ద ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ మృతి పట్ల స్థానిక కార్మికులు తీవ్ర దిగ్భ్రాంతిని, నిరసనను వ్యక్తం చేశారు. ?మెదక్ బస్టాండ్ వద్ద శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలలు వేసి కార్మికులు ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా మెదక్ గుల్షన్ క్లబ్ నుండి రాందాస్ చౌరస్తా వరకు నల్ల బ్యాడ్జీలు ధరించి భారీ మౌన ప్రదర్శన నిర్వహించారు. తమ సహోద్యోగి మృతికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఈ సందర్భంగా కార్మికులు నినదించారు. ఈ ఆందోళన కార్యక్రమానికి రాజకీయ పార్టీలు మరియు వివిధ ప్రజా సంఘాల నుండి భారీ మద్దతు లభించింది. బీఆర్ఎస్ పార్టీ, తెలంగాణ రాజ్యాధికార పార్టీ, సీఐటీయూ నాయకులు సమ్మె శిబిరాన్ని సందర్శించి కార్మికులకు సంఘీభావం ప్రకటించారు.

శంకర్ గౌడ్ మృతికి రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యమే పూర్తి బాధ్యత వహించాలని మెదక్ మాజీ మున్సిపల్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్ డిమాండ్ చేశారు. శాంతియుతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా సమ్మె చేస్తున్న కార్మికులను ప్రభుత్వం అణచివేయాలని చూడటం దుర్మార్గమని సీఐటీయూ జిల్లా కార్యదర్శి మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రభుత్వం తన మొండివైఖరిని వీడి, కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.




# ఆర్టీసీ కార్మికులు సమ్మె దృష్ట్యా
# సంగారెడ్డి బస్ డిపో వద్ద భద్రత ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ

**- ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగడానికి వీలులేదు, ముందస్తు సమాచారం సేకరించాలి**

**- అధికారులకు పలు సూచనలు చేసిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్**



**సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ సమ్మె నేపథ్యంలో సంగారెడ్డి బస్ డిపో ను శుక్రవారం సందర్శించిన జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అక్కడి బందోబస్తు, భద్రత ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా డిపోలో ఉన్న ఆర్టీసీ అధికారులతో మాట్లాడి పరిస్థితులను తెలుసుకున్నారు. బస్సులు, ప్రభుత్వ ఆస్తులకు ఎటువంటి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. సమ్మె శాంతియుతంగా కొనసాగేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ మరియు రవాణా వ్యవస్థను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే డిపో పరిసరాల్లో పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టానికి లోబడి నడుచుకోవాలని అన్నారు. ప్రజలు, కార్మికులు పరస్పర సహకారంతో శాంతి భద్రతలను కాపాడటంలో పోలీసు వారికి సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

ఆర్టీసీ బస్సులు నడపడానికి అర్హత కలిగిన డ్రైవర్లు ముందుకు రావాలని సూచించారు. ఆసక్తి ఉన్న డ్రైవర్లు జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712656739కు సమాచారం ఇవ్వాలని సూచించారు. ప్రైవేట్ డ్రైవర్లు తాత్కాలికంగా విధుల్లోకి వచ్చినా, ఆర్టీసీ డ్రైవర్లు తిరిగి విధుల్లో చేరినా, వారికి ఎటువంటి బెదిరింపులు లేకుండా పూర్తి భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ విజిటింగ్‌లో ఆర్ టి సి డిపో మేనేజర్ ఉపేందర్, డిఎస్పీ సత్తయ్య గౌడ్, సంగారెడ్డి పట్టణ ఇన్స్పెక్టర్ రాము నాయుడు. ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణరెడ్డి, కొండాపూర్ సిఐ సుమన్ కుమార్ తదితరులు ఉన్నారు.

# రెవెన్యూ శాఖలో పనిచేస్తూ మరో వ్యక్తి భూమిని మార్పిడి చేసిన సదరు వ్యక్తి

**- వ్యక్తిపై చర్యలు తీసుకొని తన భూమి తనకు ఇప్పించాలన బాధితుడి ఆవేదన**

**- బాబు పైన రెవెన్యూ యంత్రాంగం చట్టపరమైన చర్యలు తీసుకోవాలి**



**మాసాయిపేట్ ఏప్రిల్24 (జనంసాక్షి) :** మాసాయిపేట మండలం పోతన్ పల్లి గ్రామానికి చెందిన ఓ రైతు భూమిని తన పేరున రికార్డులో నమోదు చేయించుకొని, మోసం చేసిన రెవెన్యూ శాఖ ఉద్యోగిపై విచారణ జరిపి తమకు న్యాయం చేయాలని బాధితుడు పోతన్ పల్లి గ్రామానికి చెందిన బర్రె సత్తయ్య అధికారులను వేడుకుంటున్నాడు. తమ గ్రామంలోని సర్వే నెంబర్ 203 లో తమ తండ్రి బర్రె పెంటయ్య 1993 సంవత్సరంలో మా పాలి వాళ్లైన బర్రె పెద్ద పోచయ్య దగ్గర కొనుగోలు చేశారని, ఇప్పటికీ ఈ భూమిలో తామే కాస్తు జేస్తూ జీవిస్తున్నామన్నారు. ఇట్టి భూమిని రెవెన్యూ శాఖలో పనిచేస్తున్న మా పాలి వ్యక్తి అయినా బర్రె బాబు మా అమాయకత్వాన్ని, ఆర్థిక పరిస్థితిని ఆసరా చేసుకొని అధికారులనూ తప్పుదోవ పట్టించి మాకు సంబంధించిన భూమిని అక్రమంగా తన పేరున రికార్డుకు ఎక్కించుకున్నాడని, తాము ప్రశ్నిస్తే నంబర్లు తారుమారు అయ్యాయని బుకాయిస్తున్నాడన్నారు. తమ భూమి తమకు చేసిస్తానంటూ కాలం గడుపుతున్నారన్నారు. కావున రెవెన్యూ అధికారులు తక్షణమే స్పందించి ఈ విషయంపై తగు విచారణ జరిపి మమ్మల్ని మోసం చేసిన బర్రె బాబుపై తగు చర్యలు తీసూకొని మాకు న్యాయం చేయాలని అధికారులను వేడుకుంటున్నాడు.

# వాగవతలి గ్రామాల రైతు కల ఫలించింది

**- విజవంతం అయిన ఘన్ పూర్ పంప్ హౌస్ ట్రయిల్ రన్ - వాగవతలి గ్రామాలకు నెరవేరిన సాగు నీటి కల**

**- ఘన్‌పూర్ పంప్ హౌస్ ద్వారా 4వేల ఎకరాల ఆయకట్టకు సాగు నీరు - 4 గ్రామాలకి, 13 చెరువులకు అందనున్న సాగునీరు**

**- రైతులకు శుభాకాంక్షలు, భూసేకరణ కు సహకరించిన త్యాగధనులకు పాదాభివందనం**

**- ఘన్‌పూర్ పంప్‌హౌస్ ట్రయిల్ రన్ సందర్బంగా సంతోషం వ్యక్తం చేసిన మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు**

**నంగునూరు, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** సిద్దిపేట నియోజకవర్గం నంగునూర్ మండలం ఘన్ పూర్ వద్ద నిర్మించిన ఘన్ పూర్ పంప్ హౌస్ నేడు అధికారులు ట్రయిల్ నిర్వహించిన సందర్భంగా మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు సంతోషం వ్యక్తం చేస్తూ శుభాకాంక్షలు తెలిపారు.సిద్దిపేట నియోజకవర్గం లోని వాగవతలి గ్రామాలకి సాగు నీటి కోసం నాడు కెసిఆర్ గారి ఆశీస్సులతో నీటి పారుదల శాఖ మంత్రి గా ఉన్న సమయం లో గండిపల్లి రిజర్వాయర్ ద్వారా సిద్దిపేట నియోజకవర్గం లోని ఈ వాగవతలి గ్రామాలకి నీటిని ఇవ్వాలని ప్రతిపాదన ఉండేదన్నారు. కానీ ఇక్కడి రైతులకు మేలు జరగదనే ఉద్దేశ్యం తో నాడు లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ (ఘన్ పూర్ పంప్ హౌస్ ) ను మంజూరు చేశామని చెప్పారు.. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వం లోనే పంప్ హౌస్ పనుల చివరి దశ వరకు పనులు పూర్తి అయ్యాయని కొద్దీ పనులు మిగిలిపోయాయాని ఈ ప్రభుత్వం వచ్చాక పనులు చేపట్టడం లో కొంత ఆలస్యం అయినప్పటికీ నేడు ట్రయిల్ రన్ చేయడం విజయవంతం కావడం వాగవతలి ప్రాంత రైతులకు శుభవార్త అని చెప్పారు..కాళేశ్వరం ప్రాజెక్టు లో భాగంగా నిర్మించిన రంగనాయక సాగర్ కుడి కాలువ ద్వారా పెద్దవాగుకు చేరే నీటిని ఘన్ పూర్ పంప్ హౌస్ కు 24 మీటర్ల ఎత్తు నుండి లిఫ్ట్ చేస్తామని, ఘన్ పూర్ పంప్ హౌస్ నుండి 24 మీటర్ల ఎత్తు నుండి కెనాల్ కు నీటిని పంప్ చేసి కెనాల్ ద్వారా వాగు అవతలి గ్రామాలకు సాగు నీరు అందనుందన్నారు.. ఇలాంటి గొప్ప కల సాకారం కావడం సంతోషంగా ఉందన్నారు.. ఈ పంప్ హౌస్ కెనాల్ ద్వారా ఘన్ పూర్, అక్కనపల్లి,గట్ల మాల్యాల, ఖాతా గ్రామాలలో 4142 ఎకరాల ఆయకట్టకు, ఘన్ పూర్ లో 4 చెరువులు, అక్కెన పల్లి లో 4 చెరువులు, గట్ల మాల్యాల లో 5 చెరువులకు నీరు రానున్నాయని చెప్పారు.. వాగు అవతలి గ్రామాల కల ఫలించిందని,



సాగు నీటి కల సాకారం అయిందని సంతోషం వ్యక్తం చేశారు.. ఈ సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలిపారు.. ఈ పంప్ హౌస్ భూసేకరణకు సహకరించిన వారందరికీ పాదాభివందనాలని తెలిపారు..

# ఘనంగా భగలాముఖి జయంతి వేడుకలు

**- అమ్మవారికి విశేష పూజలు**
**- జనమంతా భగలా నామస్మరణే**



**శివ్వంపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** దశమహావిద్యలలో అత్యుత్తమ విద్యగా పేరుగాంచిన భగలాముఖి విద్య ఎంతో విశేషమైనది శక్తివంతమైన దని, అటువంటి శక్తులు కలిగిన భగలాముఖి అమ్మవారి జయంతి వేడుకలు మండల కేంద్రమైన శివంపేట బగలా శక్తిపీఠంలో శుక్రవారం వివిధ ప్రాంతాల నుంచి తరలివచ్చిన సుమారు 50 మంది వేద పండితులు, కన్నుల పండగ అమ్మవారి జయంతి పూజాది వేడుకలను నిర్వహించారు. శుక్రవారం తెల్లవారుజామునుంచే ఋత్వికులు అమ్మవారికి సుప్రభాత సేవ, వేద పారాయణం, శాంతిపాఠం, గణపతి పూజ, పుణ్యావచనం,108 అష్టోత్తర శత కలశ స్థాపన పూజ, భగలా మూలమూర్తికి వేద పఠనం ద్వారా ఫల, పంచామృతాలతో అభిషేకాలు, అలాగే హరిద్రా, గంగ జలముల చేత అమ్మవారికి విశేషమైన అభిషేకములు చేపట్టారు, హరిద్రార్చన, మంగళ హారతి, మంత్రపుష్పాలను సైతం నిర్వహించగా, బగల బాలమూర్తికి సామూహికంగా భక్తుల చేత, దంపతుల చేత హరిద్రాజలం, గంగా జలాలతో అభిషేకాలు చేయించారు. అదేవిధంగా యజ్ఞశాలలో పసుపు కొమ్ములతో బగలాముఖి మూల మంత్ర హోమం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆ తర్వాత మహా పూర్ణాహుతి, వేద ఆశీర్వచనం, భక్తులకు తీర్థ ప్రసాద వితరణ గావించారు. ఈ పూజాది కతృవులన్నీ బగలాముఖి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ పర్యవేక్షణలో జరిగాయి. అదేవిధంగా అమ్మవారి జయంతి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని పలు రాష్ట్రాల నుండి వివిధ ప్రాంతాల భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

అమ్మవారిని దర్శించుకున్న శేరి సుభాష్ రెడ్డి. మండల కేంద్రమైన శివ్వంపేట లోని అమ్మవారి శక్తిపీఠంలో జరుగుతున్న భగలాముఖి జయంతి వేడుకలకు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ శాసన మండలి సభ్యులు షేర్ సుభాష్ రెడ్డి హాజరై దేవాలయంలో కొలువైన భగలాముఖి అమ్మవారిని ఆయన దర్శించుకొని, అభిషేకంలో పాల్గొనీ ఆయన మొక్కులు చెల్లించుకున్నారు, భక్తులందరికీ అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో భగలాముఖి ట్రస్టు సభ్యులు మాజీ జెడ్పిటిసి పబ్బా మహేశ్ గుప్తా, స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, వ్యాపార వేత్త అశోక్ జైన్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాసంపల్లి రామగౌడ్, వంజరి కొండల్, జోగని నవీన్, భాస్కర్ గుప్తా లతో పాటు అమ్మవారి భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

# ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న అనే స్ఫూర్తితో...

**- పైతర గ్రామంలో సిద్ధమవుతున్న కళ్యాణమండపం**



**కొల్చారం, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ప్రార్థించే పెదవుల కన్నా - సహాయం చేసే చేతులు మిన్న అనేది మదర్ థెరిస్సా చెప్పిన మాటలు అత్యంత స్ఫూర్తిదాయకమైనవి... కేవలం మాటలతో దేవుని వేడుకోవడం కంటే ఆపదలో ఉన్న వారికి చేతనైన సహాయం చేయడం ద్వారా మానవత్వాన్ని చాటడమే నిజమైన సేవ. మానవసేవయే-మాధవ సేవ... తోటి మనుషులకు చేసే సేవ, దేవునికి చేసే పూజతో సమానం అని అర్థం. ఇది నిస్వార్థ సేవా భావాన్ని, మానవతా విలువలను పెంపొందిస్తుంది. పేదలకు, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడం, ప్రేమను పంచడం ద్వారానే నిజమైన దైవత్వాన్ని పొందగలమని ఈ సూక్తి చెబుతుంది. మెదక్ జిల్లా కొల్చారం మండలం పైతర గ్రామానికి చెందిన ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబీకులు చేసే సేవలు పై సూక్తులకు సార్థకం చేకూరుస్తుంది. చిన్నతనంలోనే హైదరాబాద్ వెళ్ళిన ఈ కుటుంబీకులు వ్యాపారాలను అభివృద్ధి చేసుకొని తన సొంత గ్రామానికి చెందిన నిరుపేదలకు ఉచిత వైద్య సేవలు ... ప్రతి ఏటా హోలీ పండుగ రోజు భ్రమరాంబ మల్లికార్జున స్వామి కళ్యాణోత్సవం, గ్రామస్తులందరికీ అన్నదానం తన సొంత ఖర్చులతో నిర్వహించి గ్రామస్తులందరినీ ఒక తాటిపైకి తెచ్చి ఐక్యమత్యంగా ఉండేందుకు తన వంతుగా కృషి చేస్తున్నారు. ఈసారి మరో అడుగు ముందుకు వేసి గ్రామస్తుల వివాహాది శుభకార్యాలను నిర్వహించేందుకు తన సొంత ఖర్చులతో కళ్యాణ మండపం నిర్మింప చేస్తున్నారు. శ్రీ భ్రమరాంబిక మల్లికార్జున స్వామి ఆలయం ముందు కళ్యాణ మండపానికి ముందుకు వచ్చారు. ప్రస్తుతం తుది దశలో ఉంది మే మూడో తారీఖున ఘనంగా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నట్లు ఎల్లుగారి రామకృష్ణారెడ్డి తెలిపారు. గ్రామాభివృద్ధి విషయంలో తన వంతు సహకారం అందిస్తున్న ఎల్లుగారి రామకృష్ణారెడ్డి కుటుంబ సభ్యులకు పైతర సర్పంచ్, మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు రవితేజ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# చదువు చెప్పిన గురువులను వదిలి వెళ్ళలేక కన్నీరు పెట్టిన విద్యార్థులు

**- బడి వీడినా వీడని విద్యార్థులు, ఉపాధ్యాయుల బంధం**
**- విద్యార్థులు, ఉపాధ్యాయుల మధ్య ఉండే నిష్కల్మసమైన ప్రేమానురాగాలకు నిదర్శనం**
**- సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు పాఠశాలలో ఘటన**




**చేర్యాల ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** విద్యాబుద్ధులు నేర్పి తమను ప్రేమగా చూసుకున్న గురువులను విడిచిపెట్టి వెళ్లలేక విద్యార్థులు కన్నీళ్లు పెట్టుకున్న హృదయ విధారకమైన సంఘటన సిద్దిపేట జిల్లా చేర్యాల మండలం ఆకునూరు గ్రామంలో చోటుచేసుకుంది. మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల ఎంపీపీఎస్ పాఠశాలలో విద్యార్థులు, తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. పాఠశాలకు సెలవులతో పాటు చివరి రోజు కావడంతో విద్యార్థులకు ప్రోగ్రెస్ కార్డులు అందజేశారు. ఈక్రమంలో ఐదు సంవత్సరాలుగా ఇదే పాఠశాలలో చదువుకొని హై స్కూల్ కు వెళ్లాల్సి ఉంది. ఇన్నేళ్లు ఎంతో ప్రేమగా చూసుకున్న ఉపాధ్యాయులను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు ఒక్కసారిగా భావోద్వేగానికి లోనై బై వెళ్తున్నాం సార్ అంటూ ఉపాధ్యాయుల దగ్గరికి వెళ్లి హత్తుకొని కన్నీరు పెట్టుకున్నారు. అది చూసిన ఉపాధ్యాయులు చలించిపోయారు. చక్కటి భోధన అందించి సొంత పిల్లల్లాగా చూసుకున్నారని మీరు నేర్పిన చక్కటి విద్యా, క్రమశిక్షణ ఎప్పటికీ మర్చిపోలేమని మీ సేవలకు పాదాభివందనం చేస్తున్నామంటూ ఇదే స్ఫూర్తితో పై తరగతిలో కూడా మంచిగా చదువుకొని మంచి పేరు తెచ్చుకుంటామని అన్నారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ.. జన్మనిచ్చిన తల్లిదండ్రులకు, విద్యా బుద్ధులు నేర్పిన గురువులకు ఉన్న మన ఊరుకు మంచి పేరు తీసుకురావాలన్నారు. రాబోయే భవిష్యత్తులో పట్టుదలతో కష్టపడి ఇష్టంగా చదవాలని తల్లిదండ్రులు కళలు కన్న ఆశయాలు నెరవేర్చడం కోసం బంగారు భవిష్యత్తుకు ఉపాధ్యాయుల సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని, ఆరోగ్యంగా జీవించాలని ఆకాంక్షించారు. పై తరగతులకు వెళ్లడం బదిలీలు సహజమని ధైర్యంగా ఉండాలని విద్యార్థులను ఓదార్చారు. వేసవికాలం సెలవుల్లో ఎండల్లో తిరగకుండా చల్లటి వాతావరణంలో ఉండాలన్నారు. చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని సూచించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మేడిచెల్మి అయోధ్య, ఉపాధ్యాయులు దాసరి సమ్మయ్య, నాగిళ్ల శ్యాంసుందర్ రెడ్డి, ఉప్పల ప్రేమ్ కుమార్, సీ.హెచ్ దేవయ్య, బీ.సరోజినీ దేవి, ఏఏపీసీ చైర్ పర్సన్ తోట్ల రాజేశ్వరి, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు ఉన్నారు.

# అమ్మ చెప్పినా వినకుండా..



**పాపన్నపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఫలితం పై దిగులుతో ఓ విద్యార్థిని ఆత్మహత్య చేసుకున్న విషాద సంఘటన మెదక్ జిల్లా పొడ్చన్ పల్లి తండాలో చోటు చేసుకుంది. ఎస్ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపిన వివరాలు .. తండాకు చెందిన బానోత్ సాయిప్రియ (17) కొత్తపల్లి ఉన్నత పాఠశాలలో టెన్త్ పరీక్షలు రాసింది. పరీక్షలు రాసిన నుంచి ఇంట్లో దిగులుతో ఉండగా తల్లి లత కూతురికి అడగగా పరీక్షలు సరిగా రాయలేదని ఫెయిల్ అవుతానని భయం వేస్తుంది అని చెప్పింది. ఉత్తీర్ణత సాధించకున్న ఏమీ కాదని ధైర్యంగా ఉండమని అమ్మ సర్దిచెప్పిన అర్థంచేసుకోలేదు. శుక్రవారం తల్లి గ్రామ శివారులో ఆరబోసిన వడ్ల కుప్పల వద్దకు వెళ్లగా,ఇంట్లో ఒంటరిగా ఉన్న సాయిప్రియ ఫ్యాన్ కు చీరతో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడింది. కాసేపటికి సోదరుడు అన్నం తీసుకురావడానికి వచ్చి గమనించి తల్లికి,చుట్టూ పక్కల వారికీ సమాచారం అందించారు. పోలీసులు ఘటనా స్థలాన్ని పరిశీలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వెల్లడించారు.

# వాసవి కన్యకా పరమేశ్వరి ప్రభుత్వ అధికారిక జయంతి వేడుకలు

**- ఆర్యవైశ్యులకి దక్కిన గౌరవం**
**- అందరివాడు రేవంత్ రెడ్డి**
**- ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్తా**



**కౌడిపల్లి ఏప్రిల్ 24,(జనంసాక్షి) :** శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలను తెలంగాణ రాష్ట్ర సర్కారు అధికారికంగా చేయాలనే నిర్ణయంతో రాష్ట్ర ఆర్యవైశ్యులకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, అన్ని వర్గాల వాడని మెదక్ జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు కౌడ శ్రీనివాస్ గుప్తా, అన్నారు. ఆర్యవైశ్యుల కుల దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి మాత జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని నిర్వహించడంపై కౌడిపల్లి ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కౌడిపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కౌడ శ్రీనివాస్ గుప్తా, మాట్లాడుతూ... ప్రభుత్వ నిర్ణయంపై ఆర్యవైశ్య సంఘం హర్షం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఇది యావత్ ఆర్యవైశ్యులకు ఆత్మగౌరవం పెంపొందిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,కి కృతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, అన్ని వర్గాలకు ప్రాధాన్యతరిస్తున్నాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఆర్ఎం కుటుంబానికి సుహాసిని రెడ్డి పరామర్శ



**శివ్వంపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ ఆర్టీసీ కరీంనగర్ రీజినల్ మేనేజర్ బొడ్డు రాజు, శివంపేట మండలం ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బొడ్డుకు రవిలను జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ సుహాసిని రెడ్డి, డిసిసి అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ లతో పాటు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్ తదితరులు శుక్రవారం పరామర్శించారు. వీరి తండ్రి బొడ్డు రాజలింగం గురువారం గుండెపోటుతో మృతి చెందగా వారిని పరామర్శించి కుటుంబానికి అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, రత్నాపూర్ సర్పంచ్ యాదగిరి ఇతర గ్రామాల కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

## విద్యుత్ ప్రమాద బాధితులకు ఎమ్మెల్యే ఆర్థిక సహాయం...

**- ఎమ్మెల్యే పట్లోళ్ల డాక్టర్ సంజీవరెడ్డి**



**నారాయణఖేడ్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** నారాయణఖేడ్ నియోజకవర్గం కల్హేర్ మండల పరిధిలోని బీబీపేట్ గ్రామంలో నిన్న రాత్రి చోటుచేసుకున్న విద్యుత్ ప్రమాద బాధితులను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి సతీమణి పట్లోళ్ల అనుపమ రెడ్డి బాధితులను పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంద్రపల్లి సుశీల (భర్త సాయిలు) నివాసం షార్ట్ సర్క్యూట్ కారణంగా దగ్ధమైం దన్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే, తక్షణమే స్పందించి బాధితులకు అండగా నిలిచారు. ప్రమాదంలో సర్వం కోల్పోయిన సుశీల కుటుంబానికి ఎమ్మెల్యే తనవంతుగా ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబ పోషణకు ఇబ్బంది కలగకుండా బియ్యం, పప్పులు వంటి నిత్యావసర సరుకులను స్వయంగా అందజేసి మానవత్వాన్ని చాటుకున్నారు. బాధితులకు ప్రభుత్వం తరపున కూడా పూర్తిస్థాయిలో సహాయం అందేలా చూస్తానని, ఎవరూ అధైర్యపడవద్దని ఈ సందర్భంగా ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయి రోడ్డున పడ్డ పేద కుటుంబాలను ఆదుకుంటాం అన్నారు. ఈ కార్యక్రమంలో గుండు స్వప్న మోహన్ మాజీ జడ్పీటీసీ,సాయిలు గ్రామ సర్పంచ్ సంతోషవ్వ సాయిలు పాల్గొన్నారు.

## కొల్చారం మండలానికి మంజూరైన 61 కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణి కార్యక్రమం

**- కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్**



**కొల్చారం, ఏప్రిల్ 24, (జనంసాక్షి) :** నర్సాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి మరియు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రెడ్డిపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో మెదక్‌జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు వివేక్ వెంకటస్వామి చేతుల మీదుగా కొల్చారం మండలానికి మంజూరైన 61 కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగులగారి మల్లేశం గౌడ్ తెలిపారు. సర్పంచులు వార్డ్ మెంబర్లు ఉప సర్పంచ్లు గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు రావలయునని నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు.

## దాతల సహకారం మరువరానిది

**- బ్రాహ్మణ భవన్ ప్రారంభం**

**- మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి**



**శివ్వంపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** దాతల సహకారం మరవరానీదని మాజీ సీఎం కేసీఆర్ రాజకీయ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన శివంపేటలోని భగలాముఖి శక్తిపీఠం ప్రాంగణంలో దాతలు అశోక్ జైన్, చంద్రాబాయి, మంగళ్ చంద్, లలిత దేవి, అలాగే పాండురంగరావు, కమలాదేవి కవిత ప్రసాద్, శ్రీ విశాల్ ల యొక్క సహకారం తో నిర్మించిన బ్రాహ్మణ నివాస్ భవనాన్ని శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, భగలాముఖి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్, అమ్మవారి ఉపాసకులు శాస్త్రుల వెంకటేశ్వర శర్మ, మాజీ జెడ్పిటిసి, భగలాముఖి ట్రస్ట్ సభ్యులు పబ్బా మహేశ్ గుప్తాలతో కలిసి శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధార్మిక సేవా కార్యక్రమాలకు, అలాగే బ్రాహ్మణ నివాస భవన నిర్మాణానికి భక్తులు ముందుకు వచ్చి వారి యొక్క హితోదిక సహాయం అందించడం ఎంతో అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ మహేశ్ గుప్తా, ప్రముఖ వ్యాపార వేత్త అశోక్ జైన్, స్థానిక సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్, ఉప సర్పంచ్ ఇసుగారి మల్లేష్, మాజీ సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, నాయకులు బాసంపల్లి రామగౌడ్, వంజరి కొండల్, ఏం. భాస్కర్ గుప్తా, జే. నవీన్ లతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికులవి ఆత్మహత్యలు కావు ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

**- బీజేపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్**



**చేర్యాల/మద్దూరు ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్రంలో ఆర్టీసీ కార్మికుల ఆవేదన ఈ స్థాయికి చేరుకోవడం తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వపు నిర్లక్ష్యం, నిర్బంధం, అహంకార పాలనకు నిదర్శనమని బీజేపీ రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి డాక్టర్ బొంగోని సురేష్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. వరంగల్ జిల్లా నర్సంపేటకు చెందిన ఆర్టీసీ డ్రైవర్ కోల శంకర్ గౌడ్ పెట్రోలు పోసుకుని నిప్పంటించుకుని చికిత్స పొందుతూ మరణించడం అత్యంత విషాదకరం..ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ ప్రభుత్వ హత్యే అన్నారు. గత రెండు సంవత్సరాలుగా కార్మికులు తమ సమస్యలు చెబుతూ వస్తుంటే పట్టించుకోకుండా, వారిని బెదిరింపులకు గురిచేసి, సమ్మెను అణగదొక్కే ప్రయత్నాలు చేసి ఈ దుస్థితికి నెట్టిందని విమర్శించారు. మరోవైపు ఆర్టీసీ కార్మికుల సమ్మె కొనసాగుతుంటే సమస్యలు పరిష్కరించాల్సింది పోయి, తక్షణ నియామకాల పేరుతో కొత్త డ్రైవర్లు, కండక్టర్లకు నోటిఫికేషన్లు విడుదల చేసి కార్మికుల మనోభావాలను రెచ్చగొట్టిందని అన్నారు. ఒకవైపు ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే యాజమాన్యం ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతున్నదని మండిపడ్డారు. సమ్మె విరమింపజేయాల్సింది పోయి మరింత ఉద్రిక్తత పెంచేలా చర్యలు తీసుకోవడం ప్రభుత్వ వైఫల్యం, పూర్తి నిర్లక్ష్యమని, ఇప్పటికే ముగ్గురు ఆర్టీసీ కార్మికులు ఆత్మహత్యాయత్నాలకు పాల్పడగా, శంకర్ గౌడ్ మరణం రాష్ట్రాన్ని కలచివేసింది. ఇంకెంతమందిని కాంగ్రెస్ ప్రభుత్వం బలి తీసుకోవాలనుకుంటోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం అణచివేత రాజకీయాలు మానుకుని కార్మికులతో చర్చలు జరిపి అన్ని డిమాండ్లు నెరవేర్చాలన్నారు. లేదంటే ఆర్టీసీ కార్మికుల పక్షాన భారతీయ జనతా పార్టీ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని హెచ్చరించారు.

## పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించాలి

**- మున్సిపల్ వైస్ చైర్మన్ చిట్టిబాబు**

**జోగిపేట, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** చిన్నపిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి, కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఆందోలు,జోగిపేట, మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల చిట్టిబాబు అన్నారు. శుక్రవారం 17వ వార్డుఅంగన్వాడీ కేంద్రంలో అన్యువల్ డే వేడుకలను అంగన్వాడి సెంటర్లో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన హాజరై మాట్లాడారు.రెండున్నర సంవత్సరాల నుండి ఐదు సంవత్సరాల వరకు కంప్లీట్ అయిన తర్వాత ప్రభుత్వ బడికి వెళ్లడానికి సిద్ధమైన చిన్నారి పిల్లలకు చిరు సన్మాన కార్యక్రమం చేశారు .అలాగే పిల్లలు కోరుకునే తినుబండారాల వస్తువులు చిన్నారి పిల్లలకు అందజేశారు.అలాగే పిల్లల తల్లులకు విజయ పాలు ప్యాకెట్స్, గుడ్లు ఇతరత్రా వస్తువులను ఆ పిల్లల తల్లులకు అందచేశారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికహారం, పిల్లలకు ఆటపాట బుద్ధులు నేర్చుకొని పెద్ద స్కూల్‌కి వెళ్లడానికి అలవాటు పడతారు అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ వైస్ చైర్మన్ ఆకుల సత్యనారాయణ (చిట్టిబాబు) అంగన్వాడీ టీచర్స్ అలాగే పట్టణంలోని ఐదు వార్డులకు సంబదించిన కౌన్సిలర్లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు 16వార్డు కౌన్సిలర్ పట్లోలా శ్రీనివాస్, 17వ వార్డు కౌన్సిలర్ నేనావత్ మేఘరాణి సైలన్, 18వ వార్డు కౌన్సిలర్ బేగరి శశిరేఖ అనిల్, 1వ వార్డు కౌన్సిలర్ గడ్డి అరుణ్ కుమార్, అలాగే అంగన్వాడీ టీచర్స్ మరియా, నగ్మా, పుష్పలత, స్వరూప, సరిత, ఆయాలు, చిన్న పిల్లల తల్లితండ్రులు మైనార్టీ నాయకుడు అడ్డు భాయ్,బాబా భాయ్ పాల్గొన్నారు.



## ప్రజాసమస్యలపై అధికారులు వెంటనే స్పందించాలి

**- ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి**

**- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక సమీక్ష సమావేశంలో అధికారులకు ఆదేశాలు**



**మహబూబ్‌నగర్ బ్యూరో ఏప్రిల్ 24(జనంసాక్షి):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో లి“ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం” అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు ప్రభుత్వ విప్, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే లి యెన్నం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఖుష్బూ గుప్తా కలిసి వివిధ శాఖల అధికారులతో సమగ్రంగా చర్చించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, ప్రభుత్వం ఆదేశాల మేరకు 99 రోజుల కార్యక్రమం విజయవంతంగా కొనసాగుతోందని తెలిపారు. గత రెండున్నర సంవత్సరాల పాలనలో ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆ పథకాల లబ్ధి ప్రజలకు సమర్థంగా చేరేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. అధికారులు బాధ్యతతో పని చేస్తూ, తమ శాఖల పరిధిలోని సమస్యలను వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల ద్వారా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. వేసవి కాలంలో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా మిషన్ భగీరథ ద్వారా ఎత్తైన ప్రాంతాలకు నీటి సరఫరాలో ఉన్న సమస్యలను గుర్తించి పరిష్కరించాలని, అవసరమైన చోట బోర్లు త్రవ్వడం, ఫ్లషింగ్ పనులకు నిధుల ప్రతిపాదనలు సమర్పించాలని తెలిపారు.

నగరంలో ప్రతిరోజు సేకరించే సుమారు 100 మెట్రిక్ టన్నుల గార్బేజ్ వల్ల మీథేన్, రసాయనాల ప్రభావంతో ప్రజలకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొన్నారు. దీనికి పరిష్కారంగా బయో మైనింగ్ చేపట్టేందుకు ప్రత్యామ్నాయ స్థలాన్ని గుర్తించాలని రెవెన్యూ, మున్సిపల్ అధికారులకు సూచించారు. మురుగు నీటి పారుదల కోసం మంజూరైన 3 ఎస్.టి.పీ ల పనులను త్వరితగతిన ప్రారంభించాలని, అవసరమైన స్థల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. నగరంలోని పార్కులపై ఆక్రమణలను గుర్తించి, వాటిని రక్షించేందుకు బోర్డులు ఏర్పాటు చేయాలని సూచించారు. కళాభారతి ఆడిటోరియం నిర్మాణ ప్రగతిపై కూడా సమీక్షించారు. వైద్య శాఖలో మందుల కొరత లేదని అధికారులు తెలిపారు. వైద్యులు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, పీహెచ్‌సీలు మరియు అర్బన్ పీహెచ్‌సీలలో సీసీ



కెమెరాల ఏర్పాటు కోసం అంచనాలు సిద్ధం చేసి సమర్పించాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో వైద్య సేవలను మరింత బలోపేతం చేయాలని పేర్కొన్నారు. అన్ని శాఖల పనితీరును సమీక్షించేందుకు ప్రతి నెలా సమీక్ష సమావేశాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే గారు తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు, బిల్లుల చెల్లింపుల గురించి సమీక్షించారు. రవాణా,పోలీస్,ఆర్‌డబి శాఖ ద్వారా ఖతీతీఅజవ ఖశ్రీభినందించారు
సమావేశం లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని జయప్రదం చేయండి

**- ఏఐటీయూసీ (బీఓసీ) రాష్ట్ర నాయకులు అందె అశోక్**



**చేర్యాల, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ప్రపంచ కార్మిక దినోత్సవం మే 1న జరిగే మేడే ఉత్సవాలను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ (బీఓసీ) రాష్ట్ర నాయకులు అందె అశోక్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని ఆకునూరు గ్రామంలో కార్మికులతో కలిసి మాట్లాడారు. శ్రమ దోపిడీకి వ్యతిరేకంగా ప్రపంచవ్యాప్తంగా మేడే ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారని తెలిపారు. ఎనిమిది గంటల పని విధానం కోసం అమెరికాలో ప్రారంభమైన కార్మిక సమ్మెల ఫలితంగా ఈ హక్కు సాధించబడిందని, ఆ చారిత్రాత్మక పోరాటానికి గుర్తుగా మేడే జరుపుకుంటున్నామని పేర్కొన్నారు. అయితే, ప్రస్తుతం దేశంలో ఎన్డీఏ ప్రభుత్వం పది గంటల పని విధానాన్ని అమలు చేస్తోందని, గతంలో పోరాడి సాధించిన 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లుగా మార్చి కార్మిక హక్కులను హరించిందని విమర్శించారు. కార్మికులకు సంఘాలు ఏర్పాటు చేసుకునే అవకాశాలు తగ్గించడంతో పాటు సమ్మె హక్కును కూడా పరిమితం చేస్తున్నారని ఆరోపించారు. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాల కార్మికులు ఐక్యంగా పోరాడాల్సిన అవసరం ఉందని, కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమాలు కొనసాగించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీపీఐ, ఏఐటీయూసీ మండల కార్యవర్గ సభ్యులు పోషబోయిన పరమశేఖర్, కడుదూరి పుల్లారెడ్డి, నీల కనకయ్య, అమరగొండ నర్సింహులు, సత్తని నర్సయ్య, అమరగొండ రాజయ్య, కోయినేని మల్లయ్య, కోయినేని నవీన్, ఉడుత మహేందర్, కోయినేని కనకయ్య, కోయినేని శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలు పంపిణీ



**బెజ్జంకి, ఏప్రిల్ 24,(జనంసాక్షి) :** మండల కేంద్రంలో గురువారం టిటిడి కళ్యాణ మండపంలో గుబిరే లింగారావు కుమార్తె వివాహ సందర్భంగా కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా బెజ్జంకి పాల డైరీ అధ్యక్షులు ఎలిగే సతీష్ మాట్లాడుతూ నిరంతరం పాలు పోసే పాడి రైతుల ఇంటి ఆడబిడ్డలకు కరీంనగర్ డైరీ తరఫున పుస్తె మట్టలు అందిస్తామని, ఇలాంటి సేవా కార్యక్రమాలు సమాజంలో పరస్పర సహకారం, ఐక్యతను పెంపొందిస్తాయి అనీ అన్నారు.ఈ కార్యక్రమంలో డైరెక్టర్ దుమాల మహేష్, అమ్మరగొండ బాలేందర్, సంఘు రవి, సూపర్వైజర్ ధను, కార్యదర్శి బండారి రాములు, సీతా లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ అధ్యక్షుడికి ఎమ్మెల్యే, పలువురి పరామర్శ



**శివ్వంపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** శివ్వంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి తండ్రి, శివ్వంపేట మాజీ ఎంపీటీసీ బొడ్డు వీరమణి భర్త బొడ్డు రాజలింగం గుండెపోటుతో గురువారం మృతి చెందారు. పార్టీ శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతారెడ్డి శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ఓదార్చారు. రాజలింగం మృతి పై బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు రమణ గౌడ్, జిల్లా ఎంపీపీల ఫోరం అధ్యక్షులు కల్లూరి హరికృష్ణ, మాజీ జడ్పీటీసీ పబ్బా మహేశ్ గుప్తా, జిల్లా గ్రంధాలయ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, జడ్పీ మాజీ కో ఆప్షన్ మెంబర్ మన్సూర్, శివ్వంపేట సర్పంచ్ రాజీపేట వెంకటేశ్వర్ లు విచారం వ్యక్తం చేసీ రాజలింగం కుటుంబ సభ్యులకు వారి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అలాగే బొడ్డు రాజలింగం మృతి పై శివ్వంపేట ప్రెస్ క్లబ్ గౌరవ అధ్యక్షులు ఇసుగారి మల్లేష్, ఉపాధ్యక్షులు పెద్దగోని నటరాజ్ గౌడ్, ప్రధానకార్యదర్శి బాసంపల్లి పోచగౌడ్, ముఖ్య సలహాదారులు ముంద్రాతి బాలేష్, కోశాధికారి బుర్ర మహేష్ గౌడ్, సహాయ కార్యదర్శి బాసంపల్లి కిషోర్ గౌడ్, సమన్వయకర్త పల్లె వీరేష్, కార్యవర్గసభ్యులు కొత్తకుమ్మరి ప్రకాష్, కుమ్మరి సురేష్, పోల్దాస్ వెంకటస్వామి సానుభూతి వ్యక్తం చేశారు.

# గ్రామ సభలో మద్యపాన నిషేధ తీర్మానం



**వెల్దుర్తి ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** వెల్దుర్తి మండలం మంగల్పర్తి గ్రామంలో పంచాయతీరాజ్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం మంగళపర్తి గ్రామంలో గ్రామ సర్పంచ్ సంధ్యారామ కృష్ణారావు ఆధ్వర్యంలో గ్రామసభను నిర్వహించారు, ముఖ్యంగా గ్రామంలో పూర్తి స్థాయిలో మద్యపాన నిషేధం చేయాలని గ్రామపంచాయతీ తీర్మానించడం జరిగింది. మద్యం అమ్మినవారికి పదివేల రూపాయల జరిమానా మద్యం తాగిన వారికి 5000 రూపాయల జరిమానా విధించాలని అలాగే బహిరంగ మలవిసర్జన చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు తీర్మానం చేయడం జరిగింది. ముఖ్యంగా గ్రామంలో ఎండాకాలంలో దృష్టిలో ఉంచుకొని నీటి ఎద్దడి లేకుండా చూడా లని గ్రామ కార్యదర్శి ఖదీర్ ఆధ్వర్యంలో తీర్మానం చేయడం జరిగింది

# ప్రాథమిక విద్యకు పునాది అంగన్వాడి కేంద్రాలు

**- సిడిపిఓ చంద్రకళ**



**మునిపల్లి ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ప్రాథమిక పాఠశాలలో చేరే విద్యార్థులకు అంగన్వాడి కేంద్రాల విద్యాబోధన పునాదిగా నిలుస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ చంద్రకళ అన్నారు. శుక్రవారం మునిపల్లి మండలం పెద్ద గోపులారం అంగన్వాడి కేంద్రంలో వార్షికోత్సవ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి సిడిపిఓ చంద్రకళ, సూపర్వైజర్ శైలజ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అంగన్వాడి కేంద్రాలలో 5 సంవత్సరాల వరకు చిన్నారులు నేర్చుకున్న బోధన ప్రాథమిక పాఠశాలలో చేసిన తర్వాత ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అంగన్వాడి కేంద్రాలలో బోధన చేస్తున్న ఉపాధ్యాయులు చిన్నారులకు నాణ్యమైన విద్యను అందించాలని సూచించారు. అనంతరం చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ మల్లేశం, అంగన్వాడి ఉపాధ్యాయురాలు పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# గర్భిణీ స్త్రీలకు మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**- 100 న్యూట్రిషన్ కిట్ల పంపిణీ చేసిన ఆవుల రాజిరెడ్డి**



**వెల్దుర్తి ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** మాసాయిపేట మండలంలోని కొప్పులపల్లి హకీంపేట్ అచ్చంపేట బొమ్మరం పోతినపల్లి నాగ్సన్పల్లి చెట్ల తిమ్మాయిపల్లి నడిమిగడ్డ తండా గ్రామాల గర్భిణీ స్త్రీలకు సుమారు 100 మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను శుక్రవారం మాసాయిపేట హై స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు ఆరోగ్యంగా ఉండటం చాలా ముఖ్యమని గర్భాధారణ సమయంలో సరైన పోషకాహారం తీసుకోవడం ద్వారా తల్లి మరియు శిశువు ఆరోగ్యంగా ఉంటుందని ఆయన తెలిపారు సమాజంలో ప్రతి ఒక్కరు గర్భిణీ స్త్రీల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలని వారి ఆరోగ్యాన్ని కాపాడడం మన అందరి బాధ్యత అని ఆయన అన్నారు ముఖ్యంగా అంగన్వాడీ కేంద్రాలలో ఇచ్చే పౌష్టికాహారం తో పాటు అదనంగా మాతృదేవోభవ న్యూట్రిషన్ కిట్లను వాడాలని ఆయన సూచించారు ఈ కార్యక్రమంలో మాసాయిపేట గ్రామ సర్పంచ్ కృష్ణారెడ్డి మండల పార్టీ అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి తలారి మల్లేశం తదితర కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



# ఆర్టీసీ కార్మికుల సమ్మెకు సంపూర్ణ మద్దతు

**- పిఆర్‌టియు జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు**

**మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) :** ఆర్టీసీ కార్మికుల దీక్షా శిబిరం వద్దకు వెళ్లి గురువారం ఆత్మబలిదానం చేసుకున్న ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మేడి సతీష్ రావు మాట్లాడుతూ దీర్ఘకాలంగా పెండింగ్లో ఉన్న ఆర్టీసీ కార్మికుల సమస్యలు అన్నింటిని ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికులు ఎవరు కూడా బలిదానాలు చేసుకోవద్దు అని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల పోరాటానికి పిఆర్‌టియు పూర్తి మద్దతు ప్రకటించారు. ప్రభుత్వం వెంటనే ఆర్టీసీ కార్మికులను చర్చలకు పిలిచి సమస్యలను పరిష్కరించి ప్రజలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి సామ్యా నాయక్, గౌరవ అధ్యక్షులు పాల్గొన్నారు.



# వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద నాణ్యత ప్రమాణాలు పాటించాలి

**- సిద్దిపేట సివిల్ సప్లై డిఎం.గోపికృష్ణ**



**కోహెడ ఏప్రిల్ 24 (జనంసాక్షి):** ప్రభుత్వం నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సిద్దిపేట జిల్లా సివిల్ సప్లై డి ఎం గోపికృష్ణ సందర్శించి, ధాన్యం కొనుగోలులో నాణ్యత ప్రమాణాలు పాటించి రైతులకు సరైన న్యాయం చేయాలని సిద్దిపేట సివిల్ సప్లై డిఎం.గోపికృష్ణ అన్నారు. శుక్రవారం మండలంలోని శనిగరం, కోహెడ, గ్రామాలలో ఐకేపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన సందర్శించారు. అన్ని వరి ధాన్యం కేంద్రం కొనుగోలు కేంద్రాలలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని అలాగే రైతులకు నీడ, త్రాగునీరు, మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సివిల్ సప్లై అధికారి శ్రీనివాస్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ విద్యాసాగర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విశారదన్ మహారాజ్ అరెస్ట్ అప్రజాస్వామికం



వెల్దండ ఏప్రిల్ 24 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ కార్మికుల హక్కుల సాధన కోసం ఆత్మహత్య చేసుకొని మరణించిన శంకర్ గౌడ్ కుటుంబానికి సంతాపం తెలపడానికి వరంగల్ జిల్లా నర్సంపేట మండలం ముతోజీపేట గ్రామానికి రానున్న డీఎస్పీ అధ్యక్షులు విశారదన్ మహారాజ్ బయటకు రాకుండా ముందస్తు అరెస్ట్ చేశారు. దీంతో గురువారం మండల పార్టీ అధ్యక్షుడు పకాడి శశికుమార్ పోలీసులు అరెస్టు చేసిన తీరుపై మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వ మొండి వైఖరి నశించాలని, బాధిత కుటుంబాన్ని శాంతి యుతంగా పరామర్శించడానికి బయలు దేరుతున్న విశారదన్ ను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

## కృష్ణ బార్డర్‌లో చెక్ పోస్ట్ లు ఏర్పాటు : కృష్ణ ఎస్సై నవీద్

కృష్ణ, ఏప్రిల్ 24 (జనంసాక్షి): రాబోయే ఖరీఫ్ కొనుగోళ్లలో పొరుగు రాష్ట్రాల నుండి తెలంగాణ రాష్ట్రానికి వరి ధాన్యం రాకపోకలను నివారించేందుకు కృష్ణ మండలం పరిధిలో 02 బోర్డర్ చెక్ పోస్ట్ లను ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేశామని కృష్ణ ఎస్సై నవీద్ తెలిపారు. గుడేబల్లూర్ శివారులోని కృష్ణ బ్రిడ్జ్ చెక్ పోస్ట్,కున్సీ శివారులోని చేగుంట చెక్ పోస్ట్ , ఈ బార్డర్ చెక్ పోస్ట్ పోలీస్ అధికారులతో పాటు, రెవెన్యూ అధికారులు ఉండి పూర్తిస్థాయి నిఘా ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. కర్ణాటక రాష్ట్రం నుండి వరి ధాన్యం రాకుండా చూడాలని, వాహనాల వే బిల్లులను తనిఖీ చేయాలని సూచించారు. ఎలాంటి అనుమతి లేకుండా ఉంటే చర్యలు తీసుకోవాలని తెలిపారు. చెక్ పోస్ట్ దగ్గర వచ్చి పోయే ప్రతి ఒక్క వాహనాల నంబర్లను రిజిస్టర్ లో నమోదు చేయాలని తెలిపారు. వ్యాపారస్తులపై నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టులు వద్దనే కాకుండా బోర్డర్ గ్రామాల నుండి పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని, నిరంతరం చెక్ పోస్ట్ పై నిఘా ఉంచాలని చెక్ పోస్ట్ లో వద్ద విధులు నిర్వర్తిస్తున్న పోలీసులు, నిరంతరం తనిఖీ చేస్తూ అప్రమత్తంగా ఉండేలా చూడాలని ఎస్సై నవీద్ తెలిపారు.

## ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలి

**- ఎంపీడీవో క్రాంతి కుమార్**

– పెద్ద శంకరంపేట ఏప్రిల్ 24 (జనంసాక్షి) : ఉపాధి హామీ పథకాన్ని కూలీలు సద్వినియోగం చేసుకోవాలని పెద్ద శంకరంపేట ఎంపీడీవో క్రాంతి కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం పెద్ద శంకరంపేట్ మండల పరిధిలోని బుజరాన్ పల్లిలో ఉపాధి హామీ పనులను ఆయన తనిఖీ చేశారు. వేసవికాలం దృష్టిలో పెట్టుకొని తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనంతరం గ్రామంలో నర్సరీ ని పరిశీలించారు. మొక్కలను కాపాడుకునేందుకు అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జైపాల్ గౌడ్, ఏపీవో సంతోష్ కుమార్ పంచాయతీ కార్యదర్శి సంగమేశ్వర్ గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు..

సర్కారు సరుకుల పక్కదారి.మిద్జిల్ కేజీబీవీ సిబ్బందిపై అనుమానాలు.

## జిల్లా అధికారి హెచ్చరించిన మారని తీరు

మిడ్జిల్. ఏప్రిల్ 24: (జనంసాక్షి) : మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాలలో నిరుపేద బాలికలకు అందించాల్సిన పోషకాహారం దుర్వినియోగం అవుతోందన్న ఆరోపణలు స్థానికంగా తీవ్ర కలకలం రేపుతున్నాయి. ప్రభుత్వం విద్యార్థినుల ఆరోగ్యం, అభివృద్ధి దృష్ట్యా నాణ్యమైన భోజనం, అల్పాహారం అందించాలని ప్రత్యేకంగా సరుకులు కేటాయిస్తున్నప్పటికీ, అవి పిల్లల కడుపులకంటే కొందరి ఇళ్లకే చేరుతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. సిబ్బందిపై అదనపు కలెక్టర్ మధుసూదన్ నాయక్ పాఠశాలలను తనిఖీ చేసి సిబ్బందినిచ్చినప్పటికీ మార్పు రాలేదని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. శుక్రవారం పాఠశాల ముందు కల్వకుర్తి రహదారిపై సిబ్బంది సరుకులు వేసుకొని వెళ్తున్నారని పలు అనుమానాలు ప్రజల్లో వ్యక్తం అవుతున్నాయి. పాఠశాలలో చదువుతున్న బాలికలకు సరిపడా భోజనం అందకపోవడంతో వారు ఆకలితో ఇబ్బందులు పడుతున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు

**- జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్**





మెదక్ జిల్లా బ్యూరో చీఫ్, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : యువతకు మారుతున్న కాలానికి అనుగుణంగా తాము ఎంచుకున్న రంగాలలో నైపుణ్యాలను మెరుగు పరచుకోవడం ద్వారా ఉద్యోగ అవకాశాలు సాధ్యపడతాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ పేర్కొన్నారు. 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో సంక్షేమ వారంలో భాగంగా శుక్రవారం సమీకృత కలెక్టరేట్ కార్యాలయ ప్రజావాణి హాల్ నందు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో వివిధ కళాశాలల నుంచి ఇంటర్మీడియట్ ,డిగ్రీ పూర్తి చేసుకున్న యువతకు స్కిల్ డెవలప్మెంట్ మరియు స్వయం ఉపాధి పథకాల అమలుపై ఎస్సీ సంక్షేమ అధికారి డి ఆర్ డి ఓ పి డి శ్రీనివాసరావు, గిరిజన సంక్షేమ అధికారి నీలిమ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి ప్రకాష్ రావుతో కలిసి యువతకు శిక్షణా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ యువతకు సాంకేతిక మరియు వ్యవస్థాపక నైపుణ్యాలలో ఉచిత శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వచ్చేసిందని మారుతున్న కాలానికి అనుగుణంగా పోటీ ప్రపంచానికి దీటుగా నిలబడాలంటే కంప్యూటర్ కోర్సులలో ప్రతిభావంతులై ఉండాలన్నారు. ఈ శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని యువత లబ్ధి పొందాలన్నారు. అంతకుముందు ఐటీసీ సంస్థ నుండి ప్లాంట్ మేనేజర్ ఆనంద్, టెక్నీషియన్ శివయ్య నైపుణ్యత శిక్షణ ద్వారా ఉద్యోగాలు పొందే విధానంపై సమగ్రంగా వివరించారు. ఐ.టీ.సీ సంస్థలో 50 ఉద్యోగాలు కలవని వివరించడం జరిగింది. సంబంధిత యువత నుండి ఉద్యోగ అర్హత పత్రాలు స్వీకరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ శాఖ అధికారులు, యువత పాల్గొన్నారు.

## ఆర్టీసీ కార్మికుడు శంకర్ గౌడ్ మృతి బాధాకరం : మాజీ డిప్యూటీ స్పీకర్ పద్మ దేవేందర్ రెడ్డి

**- ఆర్టీసీ కార్మికులకు బీఆర్ఎస్ అండగా ఉంటుంది**



మెదక్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) : ఆర్టీసీ డ్రైవర్ శంకర్ గౌడ్ మృతి పట్ల మాజీ డిప్యూటీ స్పీకర్, మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు పద్మ దేవేందర్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఆత్మహత్యకు పాల్పడటం అత్యంత బాధాకరమని పేర్కొంటూ,మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ దుర్ఘటన వారి కుటుంబానికి తీరని లోటని అన్నారు. ఆర్టీసీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, న్యాయమైన హక్కుల కోసం వారు చేస్తున్న పోరాటం సమంజసమని, అయితే ఆ పోరాటంలో ప్రాణాలను కోల్పోవడం సరైంది కాదని స్పష్టం చేశారు. "పోరాటం చేయాలి… గెలవాలి… కానీ బతికి ఉండాలి. ఒక వ్యక్తి తీసుకునే తప్పుడు నిర్ణయం మొత్తం కుటుంబాన్ని చీకటిలోకి నెడుతుంది. మీరే మీ కుటుంబానికి ధైర్యం, మీరే వారి బలం" అని పేర్కొన్నారు. ఆర్టీసీ కార్మికులారా ధైర్యంగా ఉండాలని, ఎలాంటి ఆత్మహత్యల వంటి అతి నిర్ణయాలకు పాల్పడవద్దని విజ్ఞప్తి చేశారు. సమస్యలు ఎంత పెద్దవైనా, వాటికి పరిష్కారం ప్రాణాలు తీసుకోవడం కాదని, ధైర్యంగా నిలబడి పోరాడితేనే న్యాయం సాధ్యమవుతుందని తెలిపారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి, ఎన్నికల సమయంలో ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ కార్మికుల సమస్యలను సానుకూలంగా పరిశీలించి,తక్షణ చర్యలు తీసుకోవాలని కోరారు. "ఆత్మహత్యలు సమస్యలకు పరిష్కారం కావు. అవి కుటుంబానికి మరింత బాధను మిగుల్చే నిర్ణయాలు. ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలి. కలిసి పోరాడుదాం… న్యాయమైన హక్కులను సాధించుకుందాం. కార్మికుల సంక్షేమం కోసం బీఆర్ఎస్ పార్టీ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుంది" అని పునరుద్ఘాటించారు. శంకర్ గౌడ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, కుటుంబ సభ్యుల్లో ఒకరికి ఉద్యోగం కల్పించాలని కోరారు.

## ఆత్మబలిదానాలు వద్దు… హక్కుల సాధనకు కలిసి పోరాడుదాం

- **శంకరగౌడ్ ఆత్మబలిదానం కలిచివేసింది..ఆయన ఆత్మకు శాంతి చేకూరాలి**
- **ఆర్టీసీ కార్మికుల సమస్యల పరిష్కారంలో రేవంత్ సర్కార్ ఘోరంగా విఫలమైంది**
- **ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**



సంగారెడ్డి టౌన్ ఏప్రిల్ 24 (జనంసాక్షి) : ఆర్టీసీ కార్మికులు హక్కుల సాధనకోసం సంఘటితంగా కలిసి పోరాడుదాం తప్ప కార్మికులు ఎవ్వరూ తొందరపాటు నిర్ణయాలు తీసుకోవద్దు. ఆర్టీసీ కార్మిక సోదరుడు శంకర్ గౌడ్ ఆత్మ బలిదానం చేసుకోవటం తీవ్రంగా కలిచివేసింది. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ శుక్రవారం సంగారెడ్డి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్మికులు ఎవ్వరూ ఆత్మబలిదానాలకు ఒడిగట్టవద్దని విజ్ఞప్తి చేస్తున్నా. రేవంత్ రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం వల్ల ఆర్టీసీలో ఇలాంటి పరిస్థితి వచ్చింది. శంకర్ గౌడ్ ఆత్మబలిదానం కు కాంగ్రెస్ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత. అధికారంలోకి రాగానే ఆర్టీసీ విలీన ప్రక్రియను పూర్తి చేస్తామని చెప్పిన రేవంత్ మాట తప్పారు. పీఆర్ సీ లతో పాటు కార్మికుల డిమాండ్లు ఏవీ కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదు. మేనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాలు సైతం అమలు చేయకుండా రేవంత్ రెడ్డి కాలయాపన చేస్తున్నాడు. రేవంత్ రెడ్డి ఇంకా ఎంతమంది ప్రాణాలు బలి తీసుకుంటావు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో సమస్యలు పరిష్కారమయ్యే వరకు పోరాడుదాం అని 'మీ వెంటే మేమున్నాం' అని భరోసా ఇచ్చారు. ఆర్టీసీ కార్మికులకు ఇచ్చిన హామీలన్నింటినీ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించి, సమస్యల నివారణకు తక్షణ చర్యలు చేపట్టి వారిలో విశ్వాసం కల్పించాలని కోరారు. ప్రస్తుతం కొనసాగుతున్న ఆర్టీసీ కార్మికుల సమ్మెకు తమ పూర్తి మద్దతు ఉంటుందని స్పష్టం చేశారు. కార్మికులు అధైర్యానికి గురికాకుండా, కలిసికట్టుగా హక్కుల సాధన కు పోరాడుదాం అని అన్నారు. దయచేసి ఆర్టీసీ కార్మికులు ఆత్మబలిదానాలకు నిర్ణయాలు తీసుకోవద్దని ఎమ్మెల్యే చింత ప్రభాకర్ కోరారు.

## పశువుల బాట ఏర్పాటు చేస్తేనే వెంచర్కు అనుమతులు ఇవ్వాలి

బిజినపల్లి, ఏప్రిల్ 24 (జనంసాక్షి) : మండల పరిధిలోని పాలెం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న వెంచర్లో పశువుల బాట ఏర్పాటు చేస్తేనే వెంచర్కు అనుమతులు ఇవ్వాలని బాట ఏర్పాటు చేయకుండా అనుమతులు ఇస్తే తీవ్ర ఆందోళనలు చేపడతామని కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చరించారు నువ్వు ఖర్చులకు శుక్రవారం పాలెం గ్రామంలో మాజీ సర్పంచ్ బుర్రి యాదవ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాజీ ఎంపీటీసీ బలరాం గౌడ్, వార్డు సభ్యుడు పరశురాములు, నాయకులు గోవిందు రామకృష్ణ, జయకృష్ణ గౌడ్ పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సర్వే నంబర్లు 19 లో, 20 లలో కొంతకాలం క్రితం ఏర్పాటు చేసిన శ్రీ వెంకటేశ్వర వెంచర్‌కు సరైన రహదారి సదుపాయం లేకపోయినా, అధికారులు తప్పుడు పత్రాలతో అనుమతులు మంజూరు చేస్తున్నారని ఆరోపించారు. గ్రామంలో రైతులు, ప్రజలు ఏళ్లుగా సరైన బాట లేక ఇబ్బందులు పడుతుండగా, నక్షాల్లో మాత్రం 33 అడుగుల రోడ్డు ఉందని చూపించడం అన్యాయమని అన్నారు. స్థలంలో పరిశీలిస్తే 14 నుంచి 15 అడుగుల రహదారి కూడా కనిపించదని, అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్రంగా నష్టపోతున్నారని విమర్శించారు. భవిష్యత్తులో ఇలాంటి అక్రమాలకు అడ్డుకట్ట వేయడానికి గ్రామస్థాయి కమిటీ ఏర్పాటు చేస్తామని అన్నారు. పశువుల బాటకు కనీసం 33 అడుగుల రహదారి ఏర్పాటు చేయాలని, లేనిపక్షంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు రైతులతో కలిసి నిరసన కార్యక్రమాలు చేపడతామని స్పష్టం చేశారు.